AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 137 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 27-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

పాక్‌కు మరిన్ని నీటి కష్టాలు? తుల్‌బుల్ ప్రాజెక్టుపై కీలక నిర్ణయం దిశగా కేంద్రం

" ప్రజలకు ఇబ్బంది లేకుండా
నిబంధనలు సవరించాం

స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స అందిస్తాం

రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఏపీ మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు.

అమరావతి: రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలని మిగతా 2లో

సర్కారు సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలి

బీఆర్ఎస్ పాలనలో రైతు భరోసాను రైతు బంధు అనేవారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో సర్కారు సంక్షేమ, అభివృద్ధి విషయంలో తీసుకున్న నిర్ణయాలు గోల్డెన్ పీరియడ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో మిగతా 2లో

జగన్ ర్యాలీలపై
నిషేధం విధించాలి

ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జగన్ పట్టించుకోలేదు

మూడు కార్లకే అనుమతి ఉంటే, వేల మందితో ఎలా పర్యటిస్తారని ప్రశ్న

జగన్ తీరుపై పోలీసుల నిర్లక్ష్యంపై కూడా షర్మిల విమర్శలు

జగన్ పర్యటనలు, ప్రదర్శనలు నిషేధించాలని డిమాండ్

సింగయ్య మృతి ఘటన విషయంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పై మిగతా 2లో

కబ్జాలపై ఈ వాట్సాప్ నెంబరుకు సమాచారం ఇవ్వండి

- హైదరాబాద్ లో చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించి, నగరంలోని నీటి వనరులను రక్షించేందుకు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ మరో కీలక నిర్ణయం తీసుకుంది.
- నగరంలో ఎక్కడైనా నాలాలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాలకు గురైతే వాటి సమాచారం అందజేయాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ లో చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించి, నగరంలోని నీటి వనరులను మిగతా 2లో

టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

నిర్మాణంలో కొత్తగా పదవులు పొందినవారు భాగస్వాములు కావాలని పిలుపు

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంతవరకు ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతూనే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

వ్యవసాయం దండుగ కాదు. పండుగ. రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా పని చేస్తామని పునరుద్ఘాటించారు

ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

తు భరోసా కింద ఈ నెల 16 వ తేదీన రైతు ఖాతాల్లోకి డబ్బు వేయడం ప్రారంభించినప్పటి నుంచి చెప్పిన మాట ప్రకారం 9 రోజు9 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయింది.తుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయింది.

దేశంలోనే తెలంగాణను
అగ్రభాగాన నిలబెట్టాం

2029లోనే అసెంబ్లీ ఎన్నికలు

మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం.. ఆ బాధ్యత పార్టీ నేతలదే...

ఈ పదేళ్లూ అధికార బాధ్యతలు నేను చూసుకుంటా

ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు చెల్లించడమే కాకుండా సన్న వడ్లు పండించిన వారికి బోనస్ ఇస్తున్నాం. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే అత్యధిక దిగుబడిని ఇచ్చి గర్వంగా చెప్పుకునే రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టారు.

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేంతవరకు ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతూనే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.వ్యవసాయం దండుగ కాదు. పండుగ. రైతులను మిగతా 2లో

బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వానికి
సీరియస్‌నెస్ లేదు

- గోదావరి నీళ్లను తరలించి ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు.
- గోదావరి, బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేకుండా పోయిందన్నారు
- కేబినెట్‌లో ఈ ప్రాజెక్టుపై సీరియస్ చర్చ జరగలేదన్నారు. కృష్ణా నది నీళ్ల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని.. గోదావరిలోనూ అన్యాయం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. మిగతా 2లో

ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ ను అడ్డుకుంటాం

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇరాన్‌తో యుద్ధ విరమణను Historic Victory'గా ప్రకటించారు.

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇరాన్‌తో యుద్ధ విరమణను Historic Victory'గా ప్రకటించారు.ఇరాన్ ఎప్పటికీ మిగతా 2లో

ఎట్టకేలకు అంతరిక్ష యాత్ర స్టార్ట్..
41 ఏళ్ల తర్వాత భారతీయుడు రోదసిలోకి

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష పయనం ప్రారంభమైంది.

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష పయనం ప్రారంభమైంది.

అది ఫేక్ న్యూస్.. నమ్మొద్దు: ట్రంప్

ఇరాన్ లోని మూడు అణుకేంద్రాలు లక్ష్యంగా అమెరికా ప్రత్యక్షంగా దాడులు చేసిందన్నది తెలిసిందే.

ఇరాన్ లోని మూడు అణుకేంద్రాలు లక్ష్యంగా అమెరికా ప్రత్యక్షంగా మిగతా 2లో

'ఏడాదిలోనే చంద్రబాబు చేసిన అప్పు అక్షరాల రూ.1.62 లక్షల కోట్లు'

- కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది.
- ఈ ఏడాది కాలంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత చిత్తశుద్ధితో అమలు చేశారో చెప్పాలని మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

6 ఆరేళ్ల క్రితం ఇదే రోజు విధ్వంసకరం మూడు దశాబ్దాలుగా తాను టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

విజయవాడ లో భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సీఎంగా ఉన్న నాడే హైటెక్ సిటికీ మైక్రోసాఫ్ట్ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు.

ఇప్పుడు అన్ని దేశాల్లో యువత సమస్య ఉందని పేర్కొన్నారు.

ఊహించని విధంగా టెక్నాలజీలో మార్పులు వచ్చాయని తెలిపాడు.

ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.

హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ..
అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ

నా మిత్రుడు పవన్ నేను చాలా అవమానాలు పడ్డాం

అవకాశాల గని.. అమరావతి

మూడు దశాబ్దాలుగా తాను టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ లో భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సీఎంగా ఉన్న నాడే హైటెక్ సిటికీ మైక్రోసాఫ్ట్ సహా

జగన్, ఆయన బ్యాచ్
ఆటలు ఇక సాగవు

- వైకాపా మూకలు మరోసారి రప్పా రప్పా అంటే ప్రజలే తిరగబడేలా ఉన్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు.
- జగన్, ఆయన బ్యాచ్ ఆటలు ఇక సాగవన్నారు.

ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ ను అడ్డుకుంటాం

అణ్వాయుధాన్ని సంపాదించదని, సంపాదించనివ్వమి ఆయన హెచ్చరించారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ తన దేశం అణు కార్యక్రమంపై మళ్లీ చర్చలకు సిద్ధంగా ఉందని ప్రకటించిన కొద్ది గంటలకే ఈ ప్రకటనలు వెలువడ్డాయి. అయితే.. తాము శాంతియుత అణుశక్తి వినియోగం విషయంలో హక్కులను నొక్కి చెబుతామంటూ ఇరాన్ స్పష్టం చేసింది"ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని పొందదని ప్రపంచానికి హామీ ఇస్తున్నాం. మేము వారి అణు ప్రాజెక్టును పూర్తిగా అడ్డుకున్నాం. .

ఎట్టకేలకు అంతరిక్ష యాత్ర స్టార్ట్.. 41 ఏళ్ల తర్వాత భారతీయుడు రోదసిలోకి

ఆయనతో కలిసి మరో ముగ్గురు అస్రోనట్స్ ను తీసుకుని యాక్సియం-4 (ూఇఅశీఎ-4) నింగిలోకి దూసుకెళ్లింది.ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్ విజయంతంగా స్పేస్ లోకి నిప్పులు చిమ్ముకుంటూ దూసుకెళ్లింది. మే 29న జరగాల్సిన ప్రయోగం ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడింది. కాగా ఈ ప్రయోగానికి ముందుకు కొన్ని టెక్నికల్ సమస్యలు రాగా వాటిని నాసా టీం పరిష్కరించింది.

అది ఫేక్ న్యూస్.. నమ్మొద్దు: ట్రంప్

దాడులు చేసిందన్నది తెలిసిందే. అయితే, ఈ దాడుల్లో ఇరాన్‌కు జరిగిన నష్టం గురించి పెంటగాన్‌కు చెందిన డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఓ నివేదిక తయారుచేసింది. ఈ నివేదికల్లోని విషయాలు పలు మీడియాల్లో కథనాలుగా వెలువడగా.. ఇప్పుడవి తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ నివేదికలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అవి నకిలీ వార్తలని పేర్కొన్న ఆయన.. చరిత్రలో అత్యంత విజయవంతమైన సైనిక దాడుల తీవ్రతను తగ్గించే ప్రయత్నం ఇదన్నారు. 'నకిలీ వార్తలు. చరిత్రలో అత్యంత విజయవంతమైన సైనిక దాడుల తీవ్రతను తగ్గించేందుకు కొన్ని వార్తా సంస్థలు చేస్తున్న ప్రయత్నం ఇది. ఆయా వార్తా సంస్థలను ప్రజలు నమ్మడం లేదు.

'ఏడాదిలోనే చంద్రబాబు చేసిన అప్పు అక్షరాల రూ.1.62 లక్షల కోట్లు'

గుంటూరు: కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత చిత్తశుద్ధితో అమలు చేశారో చెప్పాలని మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడారు.'ఓట్ల కోసం కూటమి నేతలు,ఎల్లో మీడియా వైఎస్ జగన్‌పై దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు 420 అబద్ధాలు,లోకేష్ 840 అబద్ధాలు చెప్పారు. చంద్రబాబు,పవన్,లోకేష్ సొంత డబ్బా కొట్టుకోవడం.. వైఎస్ జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు.2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పరిమితికి మించి అప్పులు చేశారు. వైఎస్ జగన్ పాలనలో ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉన్నాయి. ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ రూ.14లక్షల కోట్లు అప్పులు చేశారని.. చంద్రబాబు,లోకేష్ తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు సిగ్గు లేకుండా అబద్ధాలు చెప్తున్నారు. చంద్రబాబు తొలి ఏడాదిలోనే రూ.1.62 లక్షల కోట్లు అప్పు చేశారు'అని ఆరోపించారు.

జగన్, ఆయన బ్యాచ్ ఆటలు ఇక సాగవు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో నూతన బస్ డిపో ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రేషన్ లబ్ధిదారుడికి సన్న బియ్యం ఉచితంగా అందజేస్తున్నామని, రైతన్నల శ్రేయస్సు కోసం పెట్టుబడి సాయం కింద ప్రతి రైతుకు ఎకరాకు 12 వేల రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులు అందరూ గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారం కోసం చేయాలని చూపించారు.

బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేదు

గోదావరి నీళ్లను తరలించి ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి, బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేకుండా పోయిందన్నారు. కేబినెట్‌లో ఈ ప్రాజెక్టుపై సీరియస్ చర్చ జరగలేదన్నారు. కృష్ణా నది నీళ్ల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని.. గోదావరిలోనూ అన్యాయం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. గోదావరి, బనకచర్లపై అన్ని పార్టీలు ఏకం కావాలని కోరారు. చంద్రబాబు నాయుడును చర్చలకు పిలవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పనికిమాలిన చర్య అని అన్నారు. వెంటనే అపెక్స్ కౌన్సిల్ నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని అన్నారు. చంద్రబాబుతో చర్చలు చేస్తే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. గోదావరి నదీ జలాలు తెలంగాణ బతుకుదెరువు అంశమని.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు సరైన మార్గంలో లేవని ఆరోపించారు. గోదావరి, కావేరి లింక్ అని చంద్రబాబు నాయుడు చెప్పడం పెద్ద మోసమని.. గోదావరి, కావేరి లింక్‌పై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎప్పుడో అభ్యంతరం చెప్పిందని తెలిపారు.బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు గోదావరి జలాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

హైదరాబాద్ బ్రౌన్ ఫిల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ

అనేక అంతర్జాతీయ సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. ఇప్పుడు అన్ని దేశాల్లో యువత సమస్య ఉందని పేర్కొన్నారు.ఊహించని విధంగా టెక్నాలజీలో మార్పులు వచ్చాయని తెలిపాడు. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. కాంపిటీటివ్ ఎకానమీతో మనం ముందుకు వెళు ్తన్నామని.. ప్రధాన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తోందని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫిల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఎవరూ ఊహించని విధంగా అద్భుత నగరంగా అమరావతి మారబోతోందని.. టెక్నాలజీని విరివిగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ ద్వారాలో అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రాజధాని అమరావతిలో అద్భుతమైన అవకాశాలు రానున్నాయని చంద్రబాబు నాయుడు తెలిపారు.భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ విజయవాడలో ఏర్పాటు చేసిన జాతీయ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనేక రకాల సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. టెక్నాలజీ మన జీవితంలో భాగంగా మారుతుంది అన్నారు. హైదరాబాద్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో, ఇంకా కొత్త తరహాలో అమరావతిని అభివృద్ధి చేస్తామన్నారు. మొదట్లో బిజినెస్ పీపుల్‌తో రాజకీయ నాయకులు మాట్లాడే వారు కాదన్నారు.

పాక్‌కు మరిన్ని నీటి కష్టాలు? తుల్‌బుల్ ప్రాజెక్టుపై కీలక నిర్ణయం దిశగా కేంద్రం

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో సింధూ జలాల ఒప్పందంపై భారత్ కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, పశ్చిమంగా ప్రవహించే నదుల నీటిని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనివల్ల పాకిస్థాన్‌కు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.అధికార వర్గాల సమాచారం ప్రకారం, తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయని, ఏడాదిలోగా ఇది పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జీలం నదిపై (ఉలర్ సరస్సు వద్ద) నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే నీటి రవాణాకు, నిల్వకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

ఇజ్రాయెల్‌పై విజయం సాధించాం, అమెరికాను చిత్తు చేశాం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ 'విజయం' సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఈ మేరకు ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు"ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయింది" అని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ 'విజయం' పట్ల అభినందనలు అంటూ పోస్టు చేశారు.ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు. "మన ప్రియమైన ఇరాన్ అమెరికా ప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు.గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్-ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు.

దేశంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టాం

రాజులను చేయడమే లక్ష్యంగా పని చేస్తామని పునరుద్ఘాటించారు. రైతు భరోసా కింద ఈ నెల 16 వ తేదీన రైతు ఖాతాల్లోకి డబ్బు వేయడం ప్రారంభించినప్పటి నుంచి చెప్పిన మాట ప్రకారం 9 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం పూర్తయింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు ప్రత్యక్షంగా పాల్గొనడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 16 వందల రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గతంలో చెప్పినట్టుగానే 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఎకరాకు 12 వేల చొప్పున 1 కోటి 40 లక్షల ఎకరాలకు 70 లక్షల రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంగా రైతులందరికీ అభినందనలు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వానికి రైతులు మొదటి ప్రాధాన్యత. ఆ తర్వాత క్రమంలో మహిళలు, తెలంగాణ ఉద్యమకారులైన యువతకు ప్రాధాన్యతనిస్తున్నాం. అందుకే అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే రైతు భరోసా కింద 7,625 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం. వచ్చే పదేండ్లలో వ్యవసాయాన్ని పండుగ చేస్తాం. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 25,35,964 మంది రైతులకు సంబంధించి 20,617 కోట్ల రూపాయలు చెల్లించి రుణ విముక్తులను చేశాం. ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు చెల్లించడమే కాకుండా సన్న వడ్లు పండించిన వారికి బోనస్ ఇస్తున్నాం. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే అత్యధిక దిగుబడిని ఇచ్చి గర్వంగా చెప్పుకునే రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టారు.రైతాంగానికి అండగా నిలబడాలన్న లక్ష్యంతోనే రుణ మాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, స్ప్రింక్లర్స్, డ్రిప్, సోలార్ గిరి వికాసంలో పంపుసెట్లు, సివిల్ సప్లయ్ విభాగం ద్వారా ధాన్యం కొనుగోలు.. ఇలా కేవలం 18 నెలల కాలంలో వ్యవసాయ రంగంపై 1 లక్ష 04 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం ఇది. ప్రజా పాలనలో రైతులు, మహిళలు, యువకుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ పవర్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, స్కూలు పిల్లల యూనిఫామ్ కుట్టించే బాధ్యత అప్పగించడం, స్వయం సహాయ సంఘాలకు సహాయం... ఇలా కోటి మంది కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. అధికారం చేపట్టిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం ద్వారా యువకులను ఆదుకునే ప్రణాళికలతో ముందుకు వస్తాం. తదుపరి కార్యక్రమంగా రాజీవ్ యువ వికాసం చేపడుతాం. ప్రజా పాలనలో రైతులు, మహిళలు, యువకులు భద్రంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష.గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం అన్ని రకాలుగా పోరాడుతాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్రానికి ఫిర్యాదు చేశాం. ఒకవేళ కేంద్రం ప్రాజెక్టుకు అనుమతిస్తే న్యాయస్థానాల్లో పోరాడుతాం. బనకచర్లపై కేంద్ర ప్రభుత్వం ముందు రాష్ట్రం తెలిపిన అభ్యంతరాల విషయంలో అసెంబ్లీలో చర్చకు సిద్ధం.. అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు 2029లోనే జరుగుతాయని, కాంగ్రెస్ పార్టీయే తిరిగి అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చే బాధ్యత పార్టీ నాయకులదేనని చెప్పారు. '1994%-%2004 వరకు పదేళ్లు టీడీపీ, 2004%-%2014 వరకు పదేళ్లు కాంగ్రెస్, 2014%-%23 వరకు తొమ్మిదేళ్లు బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నాయి. ఇక 2023%-%33 వరకు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ఈ పదేళ్లూ అధికార బాధ్యతలు నేను చూసుకుంటా. పార్టీ కోసం పనిచేసే వారిని కాపాడుకునే బాధ్యత నాది.మీరు భవిష్యత్తు నాయకులను తయారు చేయండి..'అని సీఎం కోరారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలిచ్చే కార్యక్రమం మంగళవారం గాంధీభవన్‌లో జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా పార్టీ పదవులు పొందిన వారికి అభినందనలు తెలిపిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. 'పార్టీ నిర్మాణంలో కొత్తగా పదవులు పొందినవారు భాగస్వాములు కావాలి. అప్పుడు ప్రభుత్వంలో మీరూ భాగస్వాములవుతారు. రాజకీయంగా ఎదగడానికి ఈ పదవులు, వేదికలే ఉపయోగపడతాయి. ప్రభుత్వ బాధ్యతల కంటే పార్టీ బాధ్యతలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. వేలాది మంది పోటీ పడినా ఈ పదవులు మీకే దక్కినందుకు వాటికి న్యాయం చేయాలి. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి.పార్టీలో పనిచేసే వారికి తప్పకుండా అవకాశాలు వస్తాయి. నేను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యతలు తీసుకునేందుకు కొందరు అంగీకరించలేదు. అంగీకరించి బాధ్యతలు తీసుకున్నవారు ఇప్పుడు కార్పొరేషన్ చైర్మన్లు అయ్యారు. అయితే పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు అయినంత మాత్రాన ఇక రాజకీయ జీవితం నల్లేరు మీద నడక అవుతుందని అనుకోవద్దు.

" ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించాం

నిర్ణయించినట్లు చెప్పారు.ఏపీ మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వివరించారు.'' ప్రజలకు ఇబ్బంది లేకుండా నిబంధనలు సవరించాం.ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తాం. అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జేసీతో దర్యాప్తు చేయిస్తాం. సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తాం. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్య చికిత్స అందిస్తాం. గతంలో పునాదులు పూర్తయిన భవనాలు తొలుత పూర్తి చేస్తాం. టెండర్లు దక్కించుకున్న జీఏడీ, హెచ్‌వోడీ టవర్లను ఎన్‌సీసీ, ఎల్ అండ్ టీ, షాపూర్ పల్లోంజీ సంస్థకు అప్పగిస్తాం. సీఆర్‌డీఏ సమావేశ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది" అని పార్థసారథి తెలిపారు.పురపాలకశాఖలో 40 బిల్డింగ్ ఇన్స్పెక్టర్ల పోస్టుల అప్గ్రేడ్కు ఆమోదం మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం భవన నిర్మాణ చట్టంలో నిబంధనల సవరిస్తూ, సులువుగా అనుమతులు వచ్చేలా కొన్ని సవరణలకు కేబినెట్ ఆమోదం టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటకశాఖకు బదిలీకి అనుమతి.పర్యాటక ప్రాంతం గండికోట వద్ద రిసార్టు ఏర్పాటు కోసం 50 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం శ్రీశైలం డ్యామ్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ సేఫ్టీ పనుల కోసం 350 కోట్ల-నిధుల విడుదలకు ఆమోదం ఇరు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయంవిజయవాడలో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాన్ని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ నుంచి ఏపీ కల్చరల్ విభాగానికి బదిలీ చేయాలని నిర్ణయం పెండింగ్ పనులను ఏపీ కల్చరల్ విభాగం ద్వారా నిధులిచ్చి పూర్తి చేయాలని నిర్ణయంరాజధానిలో అమరావతిలో అన్ని హంగులతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలని నిర్ణయంఇటీవల జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో పెట్టుబడులపై తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదంరాష్ట్రంలో 4687 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదంవిశాఖ మధురవాడలో 22.19 ఎకరాల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేస్తూ రూ.1582 కోట్ల పెట్టుబడులకు ఆమోదం రాజధాని అమరావతిలో ఈ3 రోడ్డును ఎన్ హెచ్ 16కు అనుసంధానించేందుకు రూ.682 కోట్ల టెండర్లు ఆమోదానికి పరిపాలన అనుమతిఎపీ మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కోసం రూ.273.17 కోట్లు మంజూరుకు పరిపాలన పరమైన అనుమతులురాష్ట్రంలో 20 మిలియన్ టన్నుల పొగాకును రాష్ట్ర ప్రభుత్వం సేకరించాలని నిర్ణయం వచ్చే ఏడాది పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ఇవ్వాలని నిర్ణయంఈ చారిత్రక యాత్రలో శు భాంశు శుక్లా భారతదేశం నుంచి xూూ కు వెళ్లిన మొదటి వ్యోమగామిగా, అలాగే 1984లో రాకేష్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడిగా నిలిచారు.కాగా ఈ ప్రయోగంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. మిషన్ లో ఉన్న వ్యోమగాములకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని తన ట్వీట్‌లో "భారతదేశం, హంగేరీ, పోలాండ్, యుఎస్ నుండి వ్యోమగాములతో కూడిన అంతరిక్ష మిషన్ విజయవంతంగా ప్రయోగించబడటాన్ని మేము స్వాగతిస్తున్నాం. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లే మొదటి భారతీయుడిగా అవతరిస్తున్నారు. ఆయన 1.4 బిలియన్ భారతీయుల కోరికలు, ఆశలు, ఆకాంక్షలను తనతో తీసుకువెళుతున్నారు. ఆయనకు మరియు ఇతర వ్యోమగాములకు శుభాకాంక్షలు!" అని రాసుకొచ్చారు.ఎమర్జెన్సీ ని ఏ భారతీయుడు మరిచిపోడని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇవాళ ఆయన ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం '%ఽ%' (ట్వీట్టర్) వేదికగా ట్వీట్ చేశారు.భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమని అన్నారు. అందుకే ఈ రోజును తమతో పాటు దేశ ప్రజలు 'సంవిధాన్ హత్యా దివస్' గా జరుపుకుంటున్నారని తెలిపారు. ఎమర్జెన్సీతో నాటి నేతలు భారత రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు పక్కన పెట్టబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, సామాన్య పౌరులను అన్యాయంగా జైలులో వేశారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అరెస్టు చేసినట్లుగా అనిపించిందని కామెంట్ చేశారు. ఎమర్జెన్సీని పరిస్థితులను ఏ భారతీయుడు అంత సులువుగా మరచిపోరని.. అందుకు వ్యతిరేకంగా పోరాడిన వారికి తన సెల్యూట్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించేందుకు..అన్ని రంగాల వారు పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటం వల్లే ఎమర్జెన్సీని ఎత్తేశారని పేర్కొన్నారు.

జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలి

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి మండిపడ్డారు.జగన్ రెంటపాళ్ల పర్యటనలో కారు ఢీకొని సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఘటనలో జగన్ తప్పు ఉందని వైఎస్ షర్మిల ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆమె గుంటూలో మాట్లాడుతూ సింగయ్య మృతిలో జగన్ తప్పు చేయలేదా అని ప్రశ్నించారు. 3 కార్లకే పోలీసులు అనుమతి ఇస్తే వేల మందితో ఎందుకు పర్యటన చేశారని షర్మిల నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని జగన్ పట్టించుకోకుండా వెళ్లిపోవడందారుణమన్నారు. ఇప్పటికే జగన్ చాలా తప్పులు చేశారని, అందుకే ఆయనపై కేసులు నమోదు అయ్యాయని షర్మిల వ్యాఖ్యానించారు.సింగయ్య మృతి ఘటనలో అటు పోలీసుల తీరునూ షర్మిల తప్పుబట్టారు. గప్ వేల మందితో వస్తుంటే అడ్డుకోకుండా చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. జగన్ ఏ పర్యటన చేసినా జనాల సమీకరణ, బలప్రదర్శన కోసమేనని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. జగన్ ప్రదర్శనలను నిషేధించాలని షర్మిల డిమాండ్ చేశారు.వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసే ర్యాలీలు, బల ప్రదర్శనలను నిషేధించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలీసుల సూచనలను పాటించకుండా జగన్ తప్పు చేశారన్నారు.ఇటీవల పల్నాడులో జగన్‌తో కరచాలనం చేసేందుకు వచ్చి ఓ వృద్ధుడు కారు కింద పడ్డాడని.. అయినా డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లారని ఆమె మండిపడ్డారు. కనీస మానవత్వం లేకుండా పక్కకు లాగి ర్యాలీగా వెళ్లారన్నారు. సొంత పార్టీ కార్యకర్తపైనా మానవత్వం లేకుండా వ్యవహరించారంటూ షర్మిల ఆ

గర్భస్థ పిండ లింగం నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

డి ఎం హెచ్ ఓ డా. ఈ.బి.దేవి హెచ్చరిక...

అనంతపురం,(ఎబి నెట్వర్క్) జూన్ 26 (అఖండ భూమి న్యూస్): జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధి కారిణీ డా.ఈ.బి. దేవిహెచ్చరించారు. గురువారంఉదయం జిల్లావైద్యఆరోగ్యశాఖకార్యాలయంలోనితన ఛాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్నబ్రూణ హత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోఉన్నప్రైవేటుఆసుత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నెట్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపైప్రభుత్వ నిబంధనమేరకుచట్టరీత్యచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డి ఎం హెచ్ ఓ స్పష్టం చేశారు. ఇంకానిర్ధారణకోసంప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధితఅధికారుల కు ప్రగతి నివేదికలనుతీసుకొని సమీక్షించడంజరుగుతున్న దనిసమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా,

పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలుకూడాఆడపిల్లలయొక్కప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయా కుటుంబసభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని,అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554- 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీనివేదికలుసమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకతగురించిఅవగా హనకార్యక్రమాలు శాఖఆధ్వర్యంలోజరుగుతు న్నట్లుతెలిపారు. అనంతరం 3 అల్ట్రాసౌండ్ స్కాన్సెంటర్లకొత్తరిజిస్ట్రేషన్లు,1 రెన్యువల్, 5 మార్పులు

చేర్పులు, ఒక సెంటర్ రద్దు పై తీర్మానించి ఆమోదించారు. ఈసమావేశంలో.డా. నారాయణస్వామి(P.O.RBSK)డా.నివేదిత (Gynaecologist) డా. రవికుమార్, (pediatrician) డా .శ్రావణి (%Pathologist%,) టీవీ అండ్ ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా . అనుపమ జేమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , ఎన్జీవో హెడ్స్ రామ్మోహన్, ఐసిడిఎస్ ప్రతినిధిసంధ్య,డా.విష్ణుమూర్తి, డెమోత్యాగరాజు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మహా క్షేత్రంలో స్వర్ణదారుడైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారు

శ్రీశైలం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): శ్రీశైలంశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల,ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వర్ణరథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజాదికాలు నిర్వహించబడ్డాయి.ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేరువజామున ముందుగా శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయి. ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పూజాదికాలలో ఆలయ అధికారులు, అర్చకస్వాములు తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

గృహాల్లో నివాసం లేకుంటే ప్రభుత్వ సంకల్పం ఎలా నెరవేరుతుంది? : ప్రత్తిపాటి

ఇళ్లులేనివారు బాధపడుతుంటే... ప్రభుత్వమిచ్చిన ఇళ్లలో ఉండటానికి టిడ్కో లబ్ధిదారులకు ఇబ్బందేమిటి..?

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో గృహాల సద్వినియోగ సమస్యపై ముఖ్యమంత్రితో మాట్లాడతాను

మెప్మా...డ్వాక్రా మహిళలనీ బెదిరించి అవినీతికి పాల్పడిన గొప్ప చరిత్ర గత పాలకులది

చిలకలూరిపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): టిడ్కో గృహాల లబ్ధిదారులు వాటిలో ఎందుకు నివాసముండటం లేదని, పట్టణ పరిధిలోని పేదలకోసం గతంలో టీడీపీప్రభుత్వం 4,512 ఇళ్లు నిర్మించి మౌలికవసతులు కల్పించినా, ఇప్పటికీ 3,300 గృహాలు ఖాళీగా ఉండటం ఏమిటని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన సంబంధిత అధికారు లతో టిడ్కో గృహాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

టిడ్కో గృహాల సద్వినియోగంపై ముఖ్యమంత్రితో చర్చిస్తాను...

లక్షలు వెచ్చించి నిర్మించిన ఇళ్లలో ఉండటానికి గతంలో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారంతా ఎందుకు నివాసం ఉండటంలేదో వారినే అడిగి తెలుసుకోవాలని, వారు నివాసానికి

విముఖంగా ఉంటే ఆ ఇళ్లను ఇతరులకు కేటాయించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఇళ్లలో నివాసం ఉండకపోతే... అవి పాడైపోవడంతో పాటు.. ప్రభుత్వ సంకల్పానికి చెడ్డపేరు వస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. కూటమిప్రభుత్వం వచ్చినప్పటినుంచీ లబ్ధిదారులు గృహాల్లో నివాసముండేలా అన్నిచర్యలు తీసుకుందన్నారు. రోడ్లు..వీధిదీపాల ఏర్పాటుతో పాటు మౌలిక వసతులు కల్పించినా ఇళ్లు నిరుపయోగంగా ఉంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఇళ్లు పొందిన వారు వాటిలో నివాసం లేకపోతే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయినట్టేనని, మరోపక్క మరలా ఇళ్లు కావాలనే దరఖాస్తులు ప్రజల నుంచి వస్తుంటాయని ప్రత్తిపాటి తెలిపారు. ఇళ్లు నిరుపయోగంగా ఉండటమనేది కేవలం చిలకలూరిపేటకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉందని ఆయన చెప్పారు. టిడ్కోగృహాల

సద్వినియోగంపై ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో సమస్య పరిష్కారంపై చర్చిస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

మెప్మా.. డ్వాక్రా మహిళల్ని బెదిరించి డబ్బులు కాజేసిన అవినీతి చరిత్ర గత పాలకులది..

టిడ్కో గృహాలపై అధికారులతో సమీక్ష అనంతరం ప్రత్తిపాటి మెప్మాసిబ్బందికి ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్పీలు సమర్థవంతంగా పనిచేసి కూటమిప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వం.. ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళల్ని కూడా దోచుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు. విధుల్లో కొనసాగడానికి కాలపరిమితి ఉన్నాకూడా కావాలని సదరు అవినీతి మంత్రి గ్రూపు సభ్యుల్ని భయపెట్టి, వారినుంచి అన్యాయంగా రూ.1000 నుంచి రూ.6,000 వరకు వసూలు చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెన్యువల్స్ ముసుగులో మెప్మా సిబ్బందిని, డ్వాక్రా మహిళల్ని ప్రలోభపెట్టి.. వారి నుంచి అందినకాడికి అడ్డగోలుగా దోచేసి, అవినీతికి పాల్పడిన చరిత్ర గతపాలకులకే దక్కిందన్నారు. సమావేశంలో టిడ్కో సిఓ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గోల్డ్ శ్రీను, నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, సిఐ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి పట్టణం 30 వార్డు భగత్ సింగ్ నగర్ లో వృద్ధులు కి రేషన్ పంపిణి : కౌన్సిలర్ కొత్తపల్లి మల్లిఖార్జున

తాడిపత్రి (ఎబి నెట్వర్క్) జూన్ 26 (అఖండ భూమి న్యూస్): జిల్లా సంయుక్త కలెక్టర్ అనంతపురం వారి ఆదేశాల మేరకు ఈ రోజు గురువారం ఉదయం 6.00 గంటల నుంచి వృద్దులకు 65 సంవత్సరాల పై పడిన వారికి వికలాంగులకు మంచానికే పరిమితమైన వారికి మీరు ఇంటివద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించి ఉన్నారు. అందులో భాగంగా. ఈరోజు భగత్ సింగ్ నగర్ లో వృద్ధులకు మరియు వికలాంగులకు మంచానికే పరిమితమైన వాళ్లకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగినది...ఈ కార్యక్రమంలో తహసిల్దార్,%జూణు%, స్టోర్ డీలర్, మరియు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ఇంటి వద్దనకే రేషన్ అందుకున్న వాళ్లు ప్రభుత్వంపై ప్రశంసలు జల్లు కురిపించి సంతోషం వ్యక్తపరిచారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు సంస్థ వికాస సౌజన్యంతో జూలై ఐదో తేదీన మెగా జాబ్ మేళా

కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలలో ఉన్న నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం కల్పిస్తూ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ నేతృత్వంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు సంస్థ వికాస సౌజన్యంతో జూలై 5వ తేదీ ఉదయం 9 గంటలకు గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడ్రన్ డిగ్రీ కళాశాలలో ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. 1350 ఖాళీలతో అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగం అవకాశం కల్పించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ సదా అవకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని జ్యోతుల నవీన్ తెలియజేశారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యర్రా లక్ష్మణరావు ఆకస్మిక మృతి.

యానాం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యానాం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,అగ్రికల్చర్ హైలెవెల్ కమిటీ మెంబర్ యర్రా లక్ష్మణరావు ఆకస్మిక మృతి... లక్ష్మణరావు భౌతికాయానికి నివాళులు అర్పించిన మహాలక్ష్మి మహిళా మండలి మాజీ ప్రెసిడెంట్ కామిశెట్టి శ్రీ వెంకట మహాలక్ష్మి,విశ్రాంత ఉద్యోగులు అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ మరియు యానం అగ్రిహార్ట్ కల్చర్ సొసైటీ సెక్రటరీ కామిశెట్టి వేణుగోపాలరావు, విశ్రాంత ఉద్యోగిని హెడ్మాస్టర్ కామిశెట్టి స్వర్ణలత..

పంట సాగు హక్కు దారు పత్రాల పై మండల స్థాయిలో రెవిన్యూ సదస్సు

పుల్లలచెరువు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఈరోజు అనగా ది 26.6.2025 నా సంయుక్త కలెక్టర్ ఆదేశాల అనుసరించి పంట సాగుహక్కుదారు పత్రాలపై మండల స్థాయిలో రెవెన్యూ వ్యవసాయ శాఖల గ్రామస్థాయి సిబ్బందికి పుల్లలచెరువు తాసిల్దార్ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మండల తాసిల్దారు కే.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి రెవెన్యూ అధికారులకు గ్రామ సహాయకులకు పలు సూచనలు చేశారు పంట సాగు చేసే భూ యజమానులకు సమానంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు అనగా అన్నదాత సుఖీభవ,పంటల బీమా, పంట నష్టపరిహారం, సబ్సిడీకి విత్తనములు మొదలైన పథకాలు అందించడమేనని తెలియజేశారు ముందుగా గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు గ్రామ రెవెన్యూ అధికారులు, పెద్ద ఎత్తున రైతులలో సిసిఆర్సి కార్డులు ఇస్తున్నట్లు ప్రచారం చేయాలన్నారు సి సి ఆర్ సి కార్డులు పొందడానికి నాలుగు స్టెప్స్ ఉంటాయని వాటి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి వి గోపికృష్ణ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ

పశువైద్యాధికారిణి కే.గాయత్రి

వేపాడ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో గొర్రెలు మేకలకు సీజనల్ వ్యాధులు ప్రారంభం అవుతాయని వాటిని నిరోధించుటకు నటల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని పశువైద్యాధికారిని కే.గాయత్రి తెలిపారు. ఈ మేరకు నేటి నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కాగా మండలంలోని దబ్బిరాజుపేట రామస్వామి పేట, పాటూరు, బోద్దాం గ్రామాల్లో సుమారుగా 2వేల గొర్రెలు మేకలకు నట్టలు నివారణ మందు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేపాడ మండలంలో 15వేల గొర్రెలు మేకలు ఉన్నాయని. గొర్రెలు, మేకలన్నింటికీ వచ్చే నెల పదో తారీకు లోపుగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం ఎస్. కోట అసిస్టెంట్ డైరెక్టర్ డా.బి చలపతి రావు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే దొబ్బిరాజుపేట గ్రామంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ చలపతి రావు తో పాటు పాటుగా వేపాడ పశువైద్య పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, (ఎబి నెట్వర్క్) జూన్ 26 (అఖండ భూమి న్యూస్): జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించి 2024-25 లో 116 పనులను 11 కోట్ల 72 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరగగా, ఇప్పటివరకు 10 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 106 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అత్యధిక ప్రాధాన్యత కింద 4 కోట్ల రూపాయలతో 27 పనుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని, చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత పనులకు సంబంధించిన నివేదికలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. ఇతర ప్రాధాన్యతల కింద 65 కోట్ల రూపాయలతో 61 పనులకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. అత్యధిక ప్రాధాన్యత పనులకు అనుమతులు మంజూరు చేసిన తర్వాత ఇతర ప్రాధాన్యత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి రూపాయి ఖర్చుని మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కింద మంజూరైన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంతకుముందు మంజూరైన పనులకు సంబంధించి మొదలుపెట్టని పనులను క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు తనిఖీ చేసి ఆ పనులు చేపట్టాలో లేదో అనేది ప్రతిపాదనలు చేయాలని, వారం రోజుల్లోపు తనిఖీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏజి ఆదినారాయణ, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మన్యపురుట్లలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు, అద్దేపల్లి గణేష్

నాతవరం అనకాపల్లి జిల్లా జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ప్రజలందరికీ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి సమ పాలల్లో అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు నర్సీపట్నం ఇన్చార్జ్ అద్దేపల్లి గణేష్ అభిప్రాయపడ్డారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మన్యపురట్ల గ్రామంలో బుధవారం రాత్రి జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలను జనసేన నాయకుల దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. దీంతో అప్పన దొరబాబు అద్దేపల్లి గణేష్ ప్రసంగిస్తూ గ్రామంలో డ్రైనేజీ రోడ్లు సమస్య అధికంగా ఉందని వీటిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో ఇచ్చిన విధంగా మెగా డీఎస్సీ, తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బోరును వర్షం కురుస్తున్న జనసేన పార్టీ ఆత్మీయ సమావేశానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన కూటమి నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీసం చిట్టిబాబు, చిన్నారి, జనసేన నాయకులు మారిశెట్టి రాజా, కూనిశెట్టి రాజు, చక్రి, యూత్ ప్రెసిడెంట్ బైన మురళి, నాతవరం వైస్ ప్రెసిడెంట్ అశ్విన్, గుంత కృష్ణ, లంక సతీష్ సమిరెడ్డి కిరణ్, నాని, త్రినాథ్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు

శ్రీశైలం ప్రాజెక్ట్ దోమల పెంట సమీపంలో టూరిస్ట్ బస్సు బోల్తా

శ్రీశైలం ప్రాజెక్ట్ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): శ్రీశైలం హైద్రాబాద్ ఘాట్ రోడ్డులో అదుపుతప్పి టూరిస్ట్ బస్సు బోల్తా పడింది తెలంగాణ రాష్ట్రం జనగామ నుంచి శ్రీశైలం మల్లన్న దర్శనానికి వస్తున్న భక్తుల బస్సు శ్రీశైలం సమీపంలోని దోమలపెంట, ఘాట్! రోడ్డులో బ్రేక్ ఫెయిల్! అయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి, పక్కనే ఉన్న కొండను వేగంగ వెళ్లి ఢీకొని ఫల్టీలు కొట్టి పడిపోయింది బస్సులో సుమారు 50,మంది భక్తులు ఉన్నారు అయితే శ్రీశైలం మల్లన్న ఆశీస్సులతో! ప్రమాదానికి గురైన బస్సులోని భక్తులు చిన్నచిన్న గాయాలతో! బయటపడ్డారు,దీనితో శ్రీశైలం ఘాట్ లో పెను ప్రమాదం తప్పింది శ్రీశైలం డ్యామ్ సమీపంలోని దోమలపెంట ఘాట్ లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది,విషయం తెలుసుకున్న దోమలపెంట!పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు! ప్రమాదానికి గల కారణాలను విచారణ చేస్తున్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు? చేస్తున్నమని పోలీసులు తెలిపారు అయితే తెలంగాణ రాష్ట్రం జనగామ నుంచి రాత్రి పదకొండు గంటల సమయంలో! శ్రీశైలానికి భక్తులు మల్లన్న దర్శనానికి టూరిస్ట్ బస్సులో బయలుదేరారు శ్రీశైలం సమీపంలోని ఘాట్? రోడ్డులో ఘటన జరిగిందని భక్తులు డ్రైవర్ తెలిపారు,,,

శ్రీశైలం మండలంలో చిరుత పులుల సంచారం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అపరమ్మత్తంగా ఉండాలని అటవీ శాఖ ఆదేశాలు



శ్రీశైలం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): నంద్యాల జిల్లా,సుండిపెంట, లింగాలగట్టు మరియు శ్రీశైలం గ్రామ ప్రజలకు అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ,చిరుత పులులు గ్రామంలో మరియు గ్రామ శివారు ప్రాంతంలో ఎక్కువగా సంచరించుచున్నాయి వర్షాకాలము అయినందున గడ్డి మరియు పిచ్చి మొక్కలు ఎక్కువ ఎత్తుకు పెరగడం, తద్వారా చిరుతపులులు కనపడకపోవచ్చు ఎప్పుడైనా ఎక్కడైనా సంచరించడానికి ఒక అనుకూలమైన ప్రదేశం కావటం తో,ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి. ఏర్పడనుంది చిరుతపులికి, శునకాలను భుజించేందుకు మక్కువ ఎక్కువ ఆ శునకాల కొరకు నివాస ప్రదేశాలలో ఎప్పుడైన ఎక్కడైన సంచరించవచ్చు. దాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామములోని మహిళలు, పిల్లలు తగు జాగ్రత్త వహించెదరని . ముఖ్యముగా పిల్లలు, మహిళలు బహిర్భూమికి వెళ్ళే సమయములో తగిన జాగ్రత్తలతో! ఉండాలని అటవీశాఖ తరపున శ్రీశైలం రేంజ్ ఆఫీసర్! తెలిపారు. విషయాన్నీ ప్రతి ఒక్కరు, శ్రీశైలం, సున్నిపెంట, లింగాల గట్టు ప్రాంతాల్లో చిరుతపులులు! ఎక్కువ సంచరించు చున్నందున ఆయా గ్రామాల ప్రజలు,అపర మత్తం వహించాలని శ్రీశైలంఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పి సుభాష్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ మదన్ కుమార్ తెలిపారు,,,

పేట పట్టణంలోఘనంగా యాంటీ డ్రగ్స్ దినోత్సవం

విద్యార్థులకు అవగాహన నిర్వహించిన అర్బన్ సీఐ రమేష్

చిలకలూరిపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): పట్టణంలోని అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పేట పట్టణ సీఐ రమేష్ యువతకు, ముఖ్యంగా విద్యార్థులకు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్ర పరిణామాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిలకలూరిపేటలోని భారత రత్న ఇందిరాగాంధీ స్కూల్‌లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో సీఐ రమేష్ మాట్లాడుతూ, యువత డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని గట్టిగా పిలుపునిచ్చారు.చాలా మంది యువత డ్రగ్స్‌కు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తద్వారా చెడు మార్గాల వైపు వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి తప్పులు చేయకూడదని, వారి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా డ్రగ్స్ నియంత్రణకు తీవ్రంగా కృషి చేస్తుందని, యువత జీవితాలు బాగుపడాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండడమే ఏకైక మార్గమని సీఐ రమేష్ స్పష్టం చేశారు.ఈ అవగాహన సదస్సులు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేసి, వారిని సరైన మార్గంలో నడిపించడానికి ఎంతగానో దోహదపడతాయి. యువత తమ జీవిత విలువలను అర్థం చేసుకుని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సీఐ రమేష్ విజ్ఞప్తి చేశారు.

వృద్ధులకు ప్రతినెలా ఐదు రోజుల ముందే రేషన్ పంపిణీ

తహసీల్దార్ వెంకటేశ్వరరావు

పుల్లల చెరువు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలలో భాగంగా వృద్ధులకు ప్రతినెలా ఐదు రోజుల ముందే రేషన్ సరుకులు ఇళ్లకే పంపిణీ చేస్తున్నట్లు పుల్లల చెరువు తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం వృద్ధులకు నిత్యా వసర రేషన్ సరుకులను ప్రతినెలా ఐదు రోజుల ముందుగానే వారి నివాసాలకు వెళ్లి అందించనున్నట్లు చెప్పారు. వృద్ధులు రేషన్ దుకా ణాలకు రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ విధానం వారికి సౌకర్యంగా ఉంటుం దన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరిస్తూ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నెలా 1వ తేదీకి ముందే రేషన్ సరుకుల పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ ప్రక్రియలో లోటుపాట్లు లేకుండా పక్కాగా పర్యవేక్షణ చేపడుతు న్నామని, ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

జనసేన బలోపేతమే అందరి లక్ష్యం కావాలి

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నాతవరం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): జనసేన పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. గురువారం నాతవరంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు, ఆశయాల మేరకే ప్రతీ ఒక్క జనసైనికులు నడుచుకోని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా పని చేసిన వారికి తగిన స్థానం. గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే వ్యక్తి జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాశాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. భవిష్యత్ మరెన్ని కార్యక్రమాలతో రాష్ట్రం సుభీక్షంగా ఉంటుందన్నారు. జనసైనికులు అందరూ కలిసిమెలిసి ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పంచాడ అసేన్ కుమార్, పోలుపర్తి శ్రీనివాస్, శేఖర్, మాకిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమలకు ముఖ్యమంత్రి బ్రాండ్ అబాసిడర్

మడకశిర, జూన్ 26 (అఖండ భూమి న్యూస్): స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమలకు బ్రాండ్ అంబాసిడర్ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు.గురువారం మడకశిరలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి పాల్గొని నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో మడకశిరలో నాలుగు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వెంటనే ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదా అవకాశాన్ని అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముఖ్యమంత్రి యువ నాయకులు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకొని అనేక కంపెనీలు రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. మడకశిర నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు కాబోతున్న తరుణంలో మరింత నిరుద్యోగ యువతీ యువకులకు మడకశిర పట్టణం డిగ్రీ కళాశాల నందు శిక్షణ తరగతులు అతిత్వరలో నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఉన్న 20 లక్షల యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 8 లక్షల ఉద్యోగాల నియామకం కోసం పరిశ్రమలు నెలకొల్పడం జరిగిందన్నారు. మండల కన్వీనర్లను ప్రకటించిన ఎమ్మెల్యే. రొల్ల మండలానికి సంబంధించి కన్వీనర్లను పార్టీ ఉత్తర్వులు మేరకు ఎమ్మెల్యే ప్రకటించారు. మండల కన్వీనర్ గా జీకే.ఈరన్న , క్లస్టర్ కన్వీనర్ గా బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిగా ఉగ్రే గౌడ్, క్లస్టర్ కో కన్వీనర్ గా మారుతీ ప్రసాద్ పేర్లను ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మెంబర్లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, బిజెపి జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కౌలు కార్డు అర్హత కలిగిన రైతులనుకార్డు పొందే విధంగా ప్రోత్సహించాలి

యర్రగొండపాలెం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఎర్రగొండపాలెం మండలంలోని తహసిల్దారి కార్యాలయమున వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ గ్రామస్థాయి సిబ్బందులకు '' కౌలు రైతు పంట సాగుదారుల హక్కు పత్రం "గురించి తహసిల్దార్ డి. మంజునాథ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి కె. నీరజ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి తాసిల్దార్ డి.మంజునాథ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కౌలు కార్డు అర్హత కలిగిన రైతులను గుర్తించి కౌలు కార్డుల యొక్క ప్రాముఖ్యత తెలియజేసి వారిని కార్డు పొందే విధంగా ప్రోత్సహించాలి మరియు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక వ్యవసాయ సంక్షేమ పథకాలు కౌలు రైతులు కూడా లబ్ధిచేకూర్చాలని తెలియపరిచారు. సి సి ఆర్ సి కోసం ముందుగా గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు ప్రజలకు తెలియపరచాలి అన్నారు. కౌలు చేసే రైతులు యజమాని యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటుగా కౌలు రైతు కూడా తన ఆధార్ కార్డు మరియు పాస్ సైజు ఫోటో ఫారంబి1 కి జత చేసి దానితో పాటు భూయజమానికి కౌలు రైతుదారునకు మధ్య పది రూపాయల స్టాంప్ మీద పరస్పర ఒప్పందము కుదుర్చుకున్నట్లుగా వ్రాసుకున్న అంగీకార పత్రాన్ని కూడా జతచేసి గ్రామ రెవెన్యూ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. గ్రామ రెవెన్యూ అధికారులు కౌలు రైతు ఇచ్చిన ఫారం వివరాలను పరిశీలించి సి సి ఆర్ సి కార్డు మంజూరు చేయడం జరుగుతుంది అందుచేత ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక వ్యవసాయ సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా వర్తిస్తుందని వివరించారు. కావున గ్రామ వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది వారి పరిధిలో గల కౌలు రైతులను గుర్తించి అవగాహన కార్యక్రమంలు జరిపించి ఎర్రగొండపాలెం మండలంకు 1238 కౌలు రైతు కార్డులు చేయాలని లక్ష్యం నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల తాసిల్దార్ డి.మంజునాథ రెడ్డి , వ్యవసాయ అధికారి కె.నీరజ , .పొట్టయ్య, ధనేశ్వర్ నాయక్, గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ వ్యవసాయ/ఉద్యానవన సహాయకులు పాల్గొనడం జరిగినది.

పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరగాలి తల్లికి వందనం ఎక్కువ మందికి రావాలి

యర్రగొండపాలెం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): గురువారం స్థానిక మండల విద్యా శాఖ అధికారి ఆఫీస్ నందు ఎంఇఓ ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఫేసియల్ అటెండెన్సు క్రమం తప్పకుండా ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల లోపు వేయాలని, కొత్తగా చేరిన విద్యార్థులు అందరిని ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. ఎక్కువ మంది విద్యార్థులను చేర్చి తల్లికి వందనం అందరికి అందేలా చేయాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బంగారు బాల్యం విద్యార్థులకు అందేలా చూడాలని ప్రతి పాఠశాలలో బంగారు బాల్యం విద్యార్థుల లిస్ట్ ప్రదర్శించాలని ఆదేశించారు. బడి బయట పిల్లలు లేకుండా చూడాలని హెచ్ఎంఎస్ నీ ఆదేశించారు మండల విద్యాశాఖ అధికారి మల్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఎం డి ఎం ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, స్టూడెంట్ కిట్లను విద్యార్థులందరికీ అందజేయాలని తెలియజేశారు. జూలై 5న జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ బాగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యమ్ ఇ ఓ ఆఫీస్ సిబ్బంది,సిఆర్పిలు పాల్గొన్నారు.

మోడీ 11 సంవత్సరాల పాలనపై స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

కాట్రేనికోన జూన్ 26 (అఖండ భూమి న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యారులో ఈరోజు 11 సంవత్సరాల మోడీ అమృతకాల పరిపాలనపై స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది మోడీ ఈ 11 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి ఆయుష్మాన్ భారత్ ఉచిత రేషన్ కరోనా సమయంలో మెడికల్ క్యాంప్ ఉచిత ఇంజక్షన్స్ జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీరు విద్యార్థులకు సర్వ శిక్ష అభియాన్ ద్వారా స్కూల్స్లో మరుగుదొడ్లు స్కూల్ అభివృద్ధి పరచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండల బిజెపి అధ్యక్షులు మట్ట శివకుమార్ జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ అసెంబ్లీ కన్వీనర్ గొల కోటి వెంకటరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గెంశెట్టి వెంకటేశ్వరరావు మట్ట సూరిబాబు నంద్యాల చంటి కొత్తలంక సురేష్ మండల ప్రధాన కార్యదర్శి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

చాపలమడుగు మెడల్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి

పుల్లలచెరువు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): పుల్లలచెరువు మండలం లోని చాపల మడుగు మోడల్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారి ఎండి ఖాసిం ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతోపాటు తరగతి ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టి వచ్చే నెలలో జరిగే మెగా పేరెంట్స్ సమావేశం నాటికి కొత్త యూనిఫామ్ తో పాటు 100 శాతం కిట్లతో విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో ఇంటింటికి బడి పాట నిర్వహించి అంగన్వాడీలు తల్లిదండ్రులు కమిటీ సభ్యులతో కలిసి పాటశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. అలాగే పాఠశాల వంటగదిని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. నిర్వాహ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టీచింగ్ స్టాఫ్ తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జ్ఞాన భారతి సెక్రటరీ సీఈఓ జోహార్ ఖాన్
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- ర్యాలీలో పాల్గొన్న జ్ఞాన భారతి విద్యార్థులు

ఇచ్చాపురం, జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యువత డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జ్ఞాన భారతి సెక్రటరీ సీఈఓ జోహార్ ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఐ ఎం చిన్ననాయుడు, తహసిల్దార్ వెంకట్రావు, ఎంఈఓ కే అప్పారావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ ఇతర అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో జ్ఞాన భారతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జోహార్ ఖాన్ మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు దారుణంగా ఉంటాయని, వాటి జోలికి పోకుండా యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి , ఉపాధ్యాయ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

పుల్లలచెరువు మండలంలో జేసీ పర్యటన

నరజాముల తండాలో విచారణ.

(పుల్లలచెరువు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): పుల్లలచెరువు మండలం నర జాములు తండాలో గురువారం నాడుజిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ పుల్లలచెరువు మండలంలోని నరజాముల తాండ గ్రామంలో గ్రామస్తులు ఇంటి నివేశన స్థలములు మరియు బోర్లు మంజూరు కోసం చేసుకున్న దరఖాస్తులపై సంయుక్త విచారణ నిమిత్తం జేసీ పర్యటించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. నరజాముల తాండలో రెవిన్యూ ల్యాండ్స్, ఫారెస్ట్ ల్యాండ్స్ ఏవనే విషయమై విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలను,మరియు ఇంటి నివేశన స్థలాలను పరిశీలించారు. విచారణలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గత ప్రభుత్వం గంజాయి.. డ్రగ్స్ తో యువత జీవితాలు నాశనం చేసింది : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వం గంజాయి... మాదకద్రవ్యాలకు రాష్ట్రంలో స్థానం లేకుండా చేసింది

మెగాడీఎస్సీ అమలు.. పరిశ్రమల ఏర్పాటుతో చంద్రబాబు యువత భవితకు ప్రాధాన్యం ఇస్తున్నారు

చిలకలూరిపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): గత ప్రభుత్వం గంజాయి...డ్రగ్స్ కు యువతను బానిసల్ని చేసి వారి జీవితాలు నాశనం చేసిందని, కూటమిప్రభుత్వం గంజాయి కట్టడితో పాటు ఇతర మాదకద్రవ్యాలకు రాష్ట్రంలో స్థానం లేకుండా చేసిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ విభాగం పట్టణంలో చేపట్టిన ర్యాలీలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ఎన్.ఆర్.టీ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలీలో సిఐ రమేష్ పోలీస్ సిబ్బందితో పాటు యువత, మహిళలు పాల్గొని.. గంజాయి, మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ ముగిసిన అనంతరం యువత, మహిళలను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. గంజాయి.. ఇతర మాదకద్రవ్యాల సంస్కృతిని గతప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టి... అమాయకులైన యువత జీవితాలు నాశనం చేసిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడిపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి అనేక చర్యలు తీసుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఈగల్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు.. ప్రత్యేక బృందాలతో గంజాయి సాగు.. రవాణా..విక్రయాలకు అడ్డుకట్ట వేశారని, ఎక్కడా డ్రగ్స్ కనిపించకుండా చేశారని ప్రత్తిపాటి తెలిపారు. యువత భవిష్యత్ కు ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే మెగా డీఎస్సీని అమలుచేసిన ప్రభుత్వం... పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ, .ఉపాధి కల్పనకు కృషిచేస్తోందన్నారు. మాదకద్రవ్యాల వాడకం... విక్రయాలవల్ల జరిగే అనర్థాలు యువతకు తెలియచేయడానికే నేడు పోలీస్ శాఖ ర్యాలీ చేపట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు.. ముఖ్యంగా యువత గంజాయి ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో పట్టణ పోలీస్లు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, గోల్డ్ శ్రీను, జాలాది సుబ్బారావు, బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ లు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పిలుపునిచ్చారు.

బెల్లంపల్లి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని,బెల్లంపల్లి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో "మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ"ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాలిటెక్నీక్ కళాశాల నుండి కూరగాయల మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీ బజార్ ఏరియా మీదుగా కాంట చౌరస్తా వరకు సాగింది.ఈ ర్యాలీలో అధికారులు,వివిధ పాఠశాలల విద్యార్థులు,యువత,రాజకీయ నాయకులు,మహిళలు,పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. "మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి"అనే నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు.అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువత ప్రతిజ్ఞ చేసి, "యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా సంతకాలు చేసారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని,అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి,ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం మరియు వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుంది,అని హెచ్చరించారు. చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని,భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారు.ఈ మత్తు అనే మహమ్మారి నుండి మన యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు.సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుంది. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి.గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి,అని సీఐ అబ్జాలుద్దీన్ కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్సైలు మహేందర్ రమేష్,ఏఎస్ఐ అలీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

మున్సిపల్ కమిషనర్ మహేష్ కి సమ్మె నోటీస్ ఇచ్చిన ఎల్లారెడ్డి మున్సిపల్ సిఐటియు అధ్యక్షులు వెంకటేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకుల ఆధ్వర్యంలో వచ్చే నెల జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నామని సమ్మె నోటీసును గురువారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ, కార్మికులు తమ హక్కులను సాధించుకోలేక తమ శక్తి నిర్వీర్యం చేయబడుతుందన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. దేశంలోని పరిస్థితినంతటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. కానీ 2024 ఏప్రిల్ 22వ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 నుంది మరణించడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వం మే 7న "ఆపరేషన్ సింధూర్"ను నిర్వహించింది. పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2024 మే 20న జరగాల్సిన సమ్మెను 2025 జూలై 9కి మార్పు చేసింది. జూలై 9న జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయన్నారు. చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్ల అమలును తక్షణమే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.26,000/-లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరిగే సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాట్లు ప్రకటించారు. పారిశ్రామిక వివాదాల చట్టం - 1947లోని సెక్షన్-22, సబ్ సెక్షన్(1)ని అనుసరించి ఈ సమ్మె నోటీస్ అందజేస్తున్నాము అన్నారు. తమ డిమాండ్లు అయినా నాలుగు లేబర్ కోడ్ అమలును రద్దు చేయాలి, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి అని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. బోనస్, ఇఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలి అని డిమాండ్ చేశారు.. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి, నైపుణ్యతను గుర్తించి వాటార్ వార్క్స్.ఎలక్ట్ ట్రిషన్ జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన (మట్టి) ఖర్చులు నిమిత్తం రూ.30,000/-లు ఇవ్వాలనీ, వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికులు స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి. స్వచ్ఛ ఆటో, ఆర్టికల్చర్, హరితహారంలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ.16,600/-ల వేతనం చెల్లించి, ఆదివారాలు, పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించి, పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్షుడు వేంకటేష్, నాయకులు.మహేందర్. మిజేందర్.వేణుగౌడ్ సాయిలు. డి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొన్న జయప్రదం చేయాలి....

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపు....



యాదగిరిగుట్ట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కేంద్రంలోని కొబ్బరికాయల హమాలి యూనియన్ ఆధ్వర్యంలో కొబ్బరికాయల యాజమాన్యానికి జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారులు వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తీసుకువచ్చి, కార్మికులకు అత్యంత ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. లేబర్ కోడ్లతో కార్మికులకు అత్యంత తీరని జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ తో జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని చెప్పారు. ఈ సమ్మెకు అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి, కొబ్బరికాయల హమాలి యూనియన్ అధ్యక్షులు చుక్కల కృష్ణ, కార్యదర్శి బండ శ్రీశైలం, నాయకులు నగేష్, వెంకట్, మధు, తదితరులు పాల్గొన్నారు....

మాదక ద్రవ్యాలను అరికట్టే బాధ్యత మనందరికీ

మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ....

రామన్నపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వాన అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, వెంకటేశ్వర్లు, న్యాయవాది మామిడి వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో విస్తృతంగా గంజాయి, మాదక ద్రవ్యాలు వికరించడం, అక్రమ రవాణా చేయడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణానను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జినుకుల ప్రభాకర్, బర్ల డేవిడ్, మొగులయ్య, జగతయ్య, కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై శివ కృష్ణ, ఎస్సై మల్లయ్య, కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది బాలగోని సాయి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

రౌతులపూడి సబ్ ఇన్స్పెక్టర్ 120 లీటర్ల నాటు సారా ని సీజ్ చేసి 4 గురు వ్యక్తు లను అరెస్ట్ చేసిన రౌతులపూడి పోలీసులు

కాకినాడ జిల్లా ఎస్పి శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఉత్తర్వులు ప్రకారం పెద్దాపురం డి ఎస్ పి శ్రీ శ్రీహరి రాజు మరియు ప్రత్తిపాడు సిఐ శ్రీ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం రౌతులపూడి పోలీస్ స్టేషన్ ఎస్సై కి రాబడిన నాటు సారా అక్రమ తయారీ మరియు రవాణా కి సంబంధించి సమాచారం మేరకు రౌతులపూడి గ్రామ శివారు లో వై ఆర్ సి కాలువ వద్ద కొండప్రాంతం లో సుమారు 200 లీటర్ల నాటు సారా తో రౌతులపూడి గ్రామానికి చెందిన గొలుసు గోవిందు, తండ్రి నూకరాజు పెంకే శ్రీను తండ్రి చిన్న సత్యనారాయణ నడిగట్ల శ్రీను తండ్రి పెద్ద అప్పారావు గంప యేసు తండ్రి పెద్ద రాజు అందరిదీ రౌతులపూడి గ్రామం వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 200 లీటర్ల నాటు సారా ను స్వాదినం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగింది ముద్దాయిలను జ్యూడిసియల్ రిమాండ్ నిమిత్తం తుని జె ఎఫ్ సి ఎం కోర్ట్ నందు హాజరు పరచడం జరుగుతుంది.ఈ రైడ్ లో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాంబాబు కానిస్టేబుల్స్ రాఘవ సుభాష్ చంద్ర బోస్ మరియు హెూమ్ గార్డ్ వెంకటేష్ పాల్గొన్నారు

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరే క దినోత్సవం

ముమ్మడివరం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ముమ్మిడివరం సి ఐ ఎం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గురువారం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో కూటమి నాయకులు తో కలిసి మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పాల్గొని మాట్లాడారు. యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా వారి విలువైన జీవితాలను తమ కుటుంబాలతో పాటు సమాజహితానికి వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, గొల్ల కోటి దొరబాబు, అర్థాన్ని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణ కుమార్, ముమ్మిడివరం ఎస్సై డి .జ్వాలా సాగర్ , ఐ పోలవరం ఎస్సై ఎం వివి రవీంద్రబాబు, కాట్రేనికోన ఎస్సై అవినాష్ , బి శ్రీ గణిత, ఎం గంగభవాని, కె రామ్ కుమార్ , ఎస్ శేషుబాబు, ములపర్తి బాలకృష్ణ,గొల్లపల్లి గోపి, ఏళ్ల ఉదయ్ , నడింపల్లి శ్రీనివాసరాజు,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు,యువత, పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వల్లంపూడి మోడల్ ప్రైమరీ పాఠశాల సందర్శన

ఎంఈఓ పి. బాల భాస్కరరావు.

వేపాడ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): మండలంలోని వల్లంపూడి మోడల్ ప్రైమరీ పాఠశాలను ఎంఈఓ పి. బాల భాస్కర రావు గురువారం సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాల పరిసరాలు తరగతి గది నిర్వహణ టాయిలెట్స్ పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే 4వ తరగతి 5వ తరగతి విద్యార్థులకు సంసిద్ధత పాఠములు ఏ దేశమేగినా, పాఠంపై విద్యార్థులకు బోధించారు. అనంతరం కిచెన్ గార్డెన్ ను అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు ఆయాకు సూచించారు. అలాగే భవితా కేంద్రంలో సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి భవిత సెంటర్ నందు చేర్పించవలసిందిగా ఉపాధ్యాయులకు తెలియజేశారు.

మారిక గిరిజన విద్యార్థులుపై పెరుగుతున్న దాతల ఆదరణ

హర్షం వ్యక్తం చేస్తున్న గిరిజన విద్యార్థులు.

వేపాడ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర గ్రామమైన మారిక గిరిగిన విద్యార్థులపై దాతల ఆదరణ పెరుగుతుండడం హర్షణీయమని పాఠశాల ఉపాధ్యాయుడు తాడి రాంబాబు తెలిపారు.ఈ మేరకు గుడివాడ బంగార్రావు రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ వారి జ్ఞాపకార్థం వారి కుమారులు గుడివాడ బంగారు రవి కిరణ్, డిసిసిబి వేపాడ బ్రాంచ్ మేనేజర్ మారిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గిరిజన విద్యార్థులు 30మందికి పలకలు,పెన్సిల్స్ పెన్నలు అందించారు. అలాగే వేపాడ వాసవి క్లబ్ సంస్థవారు మారిక మండల పరిషత్ ప్రాథమిక పా విద్యార్థులు30 మందికి 50నోట్ పుస్తకాలు ,పెన్సిల్స్, పెన్నలును వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు దుద్దు శ్రీనువాసురావు చేతులు మీదుగా అందించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీశైలం మండలం సున్నిపెంటలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు షురూ

శ్రీశైలం మండలం సున్నిపెంట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు సున్నిపెంట భ్రమరాంబ టాకీస్ - కాకుల్ సెంటర్ రోడ్ లో గత ప్రభుత్వంలో ప్రతి సెంటర్లలో అనేక గోతులు ఉండడంతో మరమ్మతులు కూడా నోచుకోని పరిస్థితులు ఉండగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు చేపట్టడం జరిగింది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చూడలేక ప్రస్తుతం రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తిచేసేందుకు కాంట్రాక్టర్కు విధులు అప్పజెప్పడం జరిగింది .ఈ మరమ్మతులు చేపడుతున్నందువలన గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అని శ్రీశైలం ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా ఈ మరమ్మతుల పనులు దగ్గరుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు వీక్షించడం జరుగుతుందని శ్రీశైల మండల ఇన్చార్జ్ యుగంధర్ రెడ్డి తెలిపారు

ఐదుగురు వైద్యులకు జారీచేసిన జిల్లా కలెక్టర్.

రామన్నపేట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ గురువారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులకు హాజరు కాని వైద్యులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులకు సమయపాలన పాటించాలని ఆదేశించారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్పటల్ సిబ్బంది సూపర్డెంట్ దగ్గర సెలవు మంజూరు కాకముందే ఎలా సెలవు తీసుకుంటారని ఈ సందర్భంగా ఆయన సిబ్బంది, ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది మొత్తం సెలవు పై వెళితే హాస్పిటల్ కి వచ్చే వారి పరిస్థితి ఎవరు పట్టించుకుంటారని నిలదీశారు. ఇబ్బంది సెలవు చిట్టి పరిశీలించారు. దేవస్థానం శుభాకాంక్షలు అందరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రసవానికి వచ్చిన వారితో ప్రేమగా మాట్లాడే, సురక్షితంగా ఇంటికి పంపించాలని సూచించారు. హాస్పిటల్ కి వచ్చిన వారికి వసతులు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పటల్ ను శుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్కు వచ్చిన రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అవుట్ పేషెంట్ విభాగాన్ని తనిఖీ చేశారు. అత్యవసర విభాగాన్ని పరిశీలించిన ఆయన హాస్పిటల్కు వచ్చిన వారిని ప్రైవేటు నిర్ధారణ కేంద్రాలకు పంపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్ డైట్ చాట్ ప్రకారం రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. సిబ్బంది మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐదుగురు వైద్యులకు సస్పెండ్ ఎందుకు చేయకూడదు చెప్పాలని షోకాజ్ నోటీసులను పంపించారు.....

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

ఆత్మకూర్ ఎం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పల్లెను, గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు కచ్చితంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

వేల్పూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ శాఖ

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): వేల్పూర్. మండల కేంద్రంలోని మోతే గ్రామంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కు మత్తు పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వేల్పూర్ యస్ఐ బి సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల్పూర్ యస్ఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలైన గంజాయి, కోకైన్, హెరాయిన్ కు బానిసలై కాకూడదుతమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులకు తీరని శోకన్ని మిగులుస్తున్నారు. మత్తు పదార్థాలు ఎవరైనా అమ్మిన, కొన్న మాకు మీరు తెలియజేయాలనీ తెలిపారు. అలాగే మైనార్లు పిల్లలకు టూ వీలర్ ఇవ్వకూడదు అని లైసెన్స్ లేని వాహనం నడిపిస్తే తల్లిదండ్రుల పైన కేసు పెట్టడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు నడుపారాదు. అలా నడిపి ఎదుటి వారి ప్రాణాలు తీస్తున్నారు. మీరు మేజర్ అయ్యాకే బండి నడపాలి. అలా కాక మైనర్ గా వున్నప్పుడు బండి నడిపితే మీ తల్లిదండ్రులను కోర్టు చుట్టూ తిప్పల్సి వుంటాదని పిల్లలకు సూచించారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ పోలీస్ శాఖ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వేల్పూర్ ఎస్ ఐ ధన్యవాదాలు తెలిపారు????

రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్లూరి

యాదగిరిగుట్ట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామానికి చెందిన గంధ మల్ల రవి ఇటీవల యాదగిరిగుట్టలో గల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి గురువారం నాడు రవి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నంద సిద్ధులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బీర్ల మహేష్, మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కుమార్, మసాజ్ పేట నాయకులు బండ సిద్దులు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.....

ఉపకార వేతనాల కోసం దరఖాస్తులకు పిలుపు

ఆలేరు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): లేరు కార్మిక సంక్షేమ మెడికల్ హాస్పిటల్ పరిధిలోని బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆలేరు బీడీ కార్మిక సంక్షేమ శాఖ మెడికల్ అధికారి నిఖిల విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని హాస్పిటల్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందే ఈ ఉపకార వేతనాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు....

పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి

యాదగిరిగుట్ట జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల సాయి జన్మదిన సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి సమక్షంలో సాయి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె సాయికి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నిర్వహించిన ప్రశాంత్ నగర్ మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి గారి జన్మదిన సందర్భంగా స్వామి వారి పాదాల వద్ద కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సాయి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మరియు రక్తదాన శిబిరాన్ని సందర్శించారు.అనంతరం రాజపేట మండల కేంద్రంలో గాల్ బ్లాడర్ శస్త్ర చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మీని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, పట్టణ అధ్యక్షులు వీరేశం, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, రామిండ్ల నరేందర్, కార్ల కర్నకార్ రెడ్డి, కనకయ్య, కటకం స్వామి, బూరుగు సతీశ్ రెడ్డి, నర్సింగ రావు, గంధమల్ల సురేష్, పిట్టల వెంకటేష్, మోత్కుపల్లి బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు....

కృష్ణ గౌడ్ మరణం మండలానికి తీరని లోటు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి....

బొమ్మలరామారం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కట్ట కృష్ణ మరణించి 8 సంవత్సరాలు గడిచిన ఆయన చేసిన సేవలు నిరంతరం ప్రజల మధ్యలో సజీవంగా ఉన్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం రాడు కృష్ణ గౌడ్ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవలు చేసిన నాయకులను ప్రజలు నిరంతరం తమ హృదయాలలో భద్రపరచుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్, తాజా మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, కృష్ణ గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లాయి పల్లి కాలువలోకి తక్షణమే నీటిని విడుదల చేసి, రైతాంగానికి సాగునీరు అందించాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ డిమాండ్...

భూదాన్ పోచంపల్లి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారన్నాడు యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి పత్తి బిక్షపతి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల మండలంలోని రైతాంగానికి అతి కీలకంగా ఉపయోగపడే పిల్లాయిపల్లి కాలువకు మరమ్మత్తులు, వెడల్పు, లోతు కోసం నీటిని నిలిపివేసి నెల రోజులలో పనులను పూర్తి చేసి సాగునీటిని విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. జూన్ 24న అందిస్తామని చెప్పిన అధికారులు నేటికీ నీటిని విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన అధికారులను నిలదీశారు. ఇప్పటికే రైతులు అనేకమంది నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నారు ముదిరిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం మరోసారి ప్రకటించిన విధంగా జూలై 1న నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి కొందరికే ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అర్హులై దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందేల జ్యోతి, మండల నాయకులు నోముల కృష్ణారెడ్డి, నెల్లికంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.....

బెల్లంపల్లి భరత క్షమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ పట్టణ సమితి సమావేశం

బెల్లంపల్లి జూన్ 26(అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి సమావేశం,కామ్రేడ్ భాశెట్టి గంగారం భవనులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు పరచాలని ఆపరేషన్ కగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పైన జరుపుతున్న మరనా హోమాన్ని వెంటనే రద్దు చేసుకొని వారితో శాంతి చర్చలు జరిపి మానవ హక్కులను కాపాడాలి, గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, అలాగే ఎన్నిక హామీల్లో భాగమైన పేద వర్గాలకు నూతన రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలనీ,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల ప్రకారం కార్పొరేషన్ పరిధిలో ఉన్న బొగ్గు గనుల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఇంటికిరాయి యాజమాన్యం చెల్లించాలి, బొగ్గు గాని కార్మికులకు సొంత ఇంటి పథకంలో భాగంగా రెండు గంటల భూమి వారికి సంబంధించిన బడ్జెట్ సపోర్ట్ ను యాజమాన్యం కల్పించాలి.భారత కమ్యూనిస్టు పార్టీ దాని అనుబంధ ప్రజా సంఘాలు మంచిర్యాల జిల్లాలో బలమైన నిర్మాణం కలిగి ఉన్న నేపథ్యంలో పార్టీ ఆఫీసుకు జిల్లా కేంద్రంలో ఒక ఎకరం భూమి కేటాయించాలి 2024. 25 సంవత్సరానికి సంబంధించిన సింగరేణి లాభాలను ప్రకటించి గని కార్మికులకు 40 శాతం వాటాను ప్రకటించాలి.సింగరేణి నూతన బొగ్గు బ్లాక్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి,బెల్లంపల్లిలో బస్సు డిపోను నిర్మించాలని అన్నారు.బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట స్వామి,రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ,సిపిఐ సీనియర్ నాయకులు,చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి, సహాయ కార్యదర్శి బొల్లం తిలక్,జిల్లా సభ్యులు గుండా చంద్రమాణిక్యం,డి ఆర్ శ్రీధర్,కొంకుల రాజేష్,సీనియర్ మహిళా కామ్రేడ్ గుండ సరోజ,బొల్లం సోని, బియ్యాల ఉపేందర్,కొండు బానేష్, అక్కేపల్లిబాబు సార్,రత్నం రాజం, తిరుపతి గౌడ్,మంతెన రమేష్,బండారి శంకర్,బోర్ల సమ్మయ్య,గోలేటి రాజలింగు, నస్పూరి తిరుమలేష్,గుండ ప్రశాంత్,అంబాల ప్రభుదాస్ నస్పూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు...

నాటి ఇందిరా, నేటి మోడీ పాలనకు తేడా లేదు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆరోపణ...

ఆలేరు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): 1975లో దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి, వందలాది మంది ప్రజానాయకులను, ప్రజాస్వామిక వాదులను, మేధావుల గొంతు నొక్కి, కమ్యూనిస్టు విప్లవకారులను బూటకపు ఎన్కౌంటర్లో కాల్చిన ఇందిరా గాంధీ పాలనకు నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ పాలనకు ఎలాంటి తేడా లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ఆరోపించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నాటి ఇందిరా ఎమర్జెన్సీ, ఏపీ నరేంద్ర మోడీప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకరిత ఎమర్జెన్సీ, దుష్పలితాలు అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాటి ఇందిరాపాలనలో ప్రతిపక్ష పార్టీల నాయకులను వదలకుండా అక్రమంగా అరెస్టులు చేసి జైలపాలు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యం వహించిన ఇందిరాగాంధీ ప్రభుత్వం అనుసరించిన రాజకీయ విధానం అత్యంత ప్రమాదకరంగా, పాశవికంగా మారిందని తెలిపారు. దేశంలో కనీస ప్రజాస్వామిక స్వేచ్ఛను, హక్కులను దుర్మార్గంగా హరించి వేసిన ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో చీకటి పాలన కొనసాగించిందని ఆరోపించారు. ఎమర్జెన్సీ ఎత్తేశాక జరిగిన జనరల్ పార్లమెంటు ఎన్నికలలో ఆమెకు ప్రజల నుండి గుణపాఠం చెప్పలేదని అన్నారు. కాలక్రమంలో ఘోరంగా రాజకీయ పతనం అనుభవించిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రాంతీయ పార్టీలతో పోటీ పడుతుందని విమర్శించారు.బిజెపి, మోడీ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత పది సంవత్సరాల కాలంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సాగిన పాలన మొత్తం ఎమర్జెన్సీని తలపించే విధంగా (దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించకుండానే బిజెపి ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని) ప్రజాస్వామిక విలువలను, కనీస స్వేచ్ఛను హరించి వేయడమే కాకుండా ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక దోపిడీ విధానాలను అమలు చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన ప్రజలను, రైతులను, కార్మికులను, ప్రజాస్వామిక వాదులను, మేధావులను, ఆదివాసీలను, మావోయిస్టులను లక్ష్యంగా చేసుకొని తన ఆశిస్తూ చర్యలను అమలు చేస్తూ బూటకపు ఎన్కౌంటర్ల పేరిట ఆందోళనకారులను హత మారుస్తున్నారని ఈ సందర్భంగా ఆయన నరేంద్ర మోడీ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అశాంతిని, అరాచక పాలన కొనసాగిస్తూ కోట్లాది రూపాయల విలువైన సహజ అడవి ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులు కొల్లగొట్టుకుపోవడానికి సహకరించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఆరోపించారు. దేశంలో పిడికెడు మందిగా ఉన్న కార్పోరేట్ల కోసమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చివేసి ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూడిన హిందుత్వ మతపరమైన రాజ్యాంగాన్ని నిర్మించుటకు కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను దేశ ప్రజలందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ప్రజా ఉద్యమాలను తీవ్రతను చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. దశాబ్దానికి పైగా కొనసాగుతున్న మోడీ పాలన అంతా అస్తవ్యస్తమేనని చెప్పారు. బ్యాంకులు లూటీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం, రైతులకు అత్యంత నష్టం చేకూర్చే రైతు చట్టాలను, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు అత్యంత నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను, రైతులను, సబ్బండ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతం రంగు ముసుగులో దేశ ప్రజల మధ్య వైరల్ సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు ఎట రెండు కోట్ల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలలో మూలుగుతున్న నిరాదనాన్ని వెలికి తీసి దేశంలోని ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలను జమ చేస్తామని గొప్పలు చెప్పిన నరేంద్ర మోడీ ప్రజలను నిలువునా మోసం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం జిఎస్టి పేరుతో అతి సామాన్యులను మొదలుకొని మధ్యతరగతి, కార్మికులు, చిరు ఉద్యోగులు, కష్టజీవులు, పేదల పై అదనపు బారాలను మూతి కోల్పోలేని స్థితులకు నెట్టివేయడమే రామరాజ్యమా అని నిలదీశారు. గత 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలపై ఆర్థిక భారాలు తప్ప, ప్రజలకు ఒరిగింది ఏమీలేదని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతమై ముందుకు వచ్చి, ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ అధ్యక్షత వహించగా నాయకులు ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వంగాల నరసింహారెడ్డి, చీరబోయిన కొమురయ్య, కళ్లెపు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు,....

తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత రేవంత్ సర్కార్ కే దక్కుతుంది..!

కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశంలో షబ్బీర్ అలీ, సురేష్ శెట్కర్..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): రైతులకు పంట పెట్టుబడి లో రేవంత్ రెడ్డి సర్కార్ 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు జమ చేసిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాచారెడ్డి మండల కేంద్రం లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , ఏఐసీసీ సెక్రటరీ విష్ణు నాథన్. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ అబ్జర్వేర్ లు. కత్తి వెంకటస్వామి. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు హాజరైనారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సాధించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దక్కుతుందని అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం అని గుర్తు చేశారు. పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి వాళ్లు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు చెప్పాలన్నారు. బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం పనిచేయడం లేదన్నారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం అన్నారు. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా హాజరు కావాలి అన్నారు. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి అన్నారు. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం అన్నారు. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు అని ఆరోపించారు. ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాధం మాట్లాడుతూ. ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. మోడీ గుజరాత్ రాష్ట్రం దేశము లోనే రోల్ మోడల్ గా చేస్తా అన్నారు. ఎందుకు చేయలేదని గుర్తు చేశారు. అదే రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణ ను రోల్ మోడల్ గా చేసి చూపించారు అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు చేశారు. సోనియా గాంధీ నాయకత్వంలో ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారు అని గుర్తు చేశారు. ఆహార భద్రత కార్డు తీసుకువచ్చి పేదలను ఆదుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.గిరిజనులకు దళితులకు భూములు అందించారు. దేశవ్యాప్తంగా 71 వేల కోట్ల రుణమాఫీ అందించారు రైతులకు చేనేత కార్మికులకు కూడా దేశవ్యాప్తంగా 5000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు.బిజెపి ప్రభుత్వంలో రైతులపై నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది ప్రాణాలు తీసుకున్నారు అని మండిపడ్డారు. కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి అధికారం రావడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు అని గుర్తు చేశారు. ప్రజలు అన్ని గమనించారు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పుంజుకొని అధికారంలోకి వస్తుంది అన్నారు. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలిఅన్నారు.ఎంపీ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి అన్నారు. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి ఉన్నారు. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము అని హెచ్చరించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం అని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి అన్నారు. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి అని మనలో మనం కలిసి ఉండాలి అని అన్నారు. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉం

నూతనంగా నిర్మించిన ఇంటిగ్రెటెడ్ మార్కెట్ గదులు అర్హులకు కేటాయించాలి

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్

బెల్లంపల్లి జూన్ 26(అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ను కలవడానికి వచ్చిన తమను అడ్డుకోవడం ఏంటని ఆగ్రహిస్తూ కార్యాలయం ఎదుట టిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో గదుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని అన్నారు. అర్హులైన వారికి కాకుండా అనర్హుల పేర్లను చేర్చి కొన్నేళ్లుగా కూరగాయలు అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్న పేదలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అవినీతి దౌర్జన్యాలు పెరిగిపోయాయి అని, శాంతియుత పద్ధతిలో మున్సిపల్ కమిషనర్ తో కలవడానికి వచ్చిన తమను పోలీసులతో అడ్డుకోవడం సరికాదన్నారు పోలీసులు

సైతం కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ లుగా పని చేస్తున్నారని ఆయన విమర్శించారు. వెంటనే అనర్హులను తొలగించి అర్హులకు మార్కెట్లో గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణం ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్, పట్టణ యూత్ ప్రెసిడెంట్ సబ్బానీ అరుణ్, పొట్లపల్లి సుభాష్రావు, మైనార్టీ నాయకులు సాజిద్,వాజీద్, మైనార్టీ ప్రెసిడెంట్ ఆలీ,నాయకులు దాసరి శ్రీను,సుందర్ రావు,లింగంపల్లి రాములు,మూర్కురి చంద్రయ్య,రమణ, తాళ్లపెల్లి మల్లయ్య,మద్దెల గోపి, కరీం,కలీమ్, గద్దల దర్మేందర్,ఈటా రాకేష్,గోడిశేల మణి,మౌనిక, ఆకుల సాయి,వినోద్,శివ తదితరులు పాల్గొన్నారు...

'మాదకద్రవ్యాల'మహమ్మారిని తరిమికొడదాం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్తడాక్టర్ కాంపల్లి శంకర్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

కళాశాలలో విద్యార్థులు,అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ

బెల్లంపల్లి జూన్ 26(అఖండ భూమి న్యూస్): ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు అనే మహమ్మారిని తరిమికొడదామని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు.

గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ%డ%పీజీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మదకద్రవ్యాలను తరిమికొడదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

ఊర్లకు ఊర్లను.. కుటుంబాలకు కుటుంబాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలను వినియోగించడం నేరమని ప్రిన్సిపాల్ అన్నారు.క్షణికమైన మత్తు కోసం జీవితాలను చిత్తు చేసుకోవద్దని సూచించారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన భవిష్యత్తును పొందాలని పిలుపునిచ్చారు.అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్య నేర్పించడంతోపాటు వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారనీ యాంటీ నార్కోటిక్ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి తెలిపారు...

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నరు. ప్రభుత్వం దగ్గర నమోదైనది 5400 మంది నమోదు కాని సుమారు 13 వేల మంది

ఉన్నారన్నారు. వారి సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఆందోళనలకు దారి తీయకుండా ఉండాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600, 19,500, 2,250 చొప్పున మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని 51వ జీవోలు రద్దు చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ గ్రాటివిటీ, డ్యూటీ చట్టాలు అమలు చేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని, మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, జిల్లా పంచాయతీరాజ్ శాఖ ను డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ ప్రకాష్ , గ్రామపంచాయతీ వర్కర్లు కే రాజు, కే రమేష్, ఆర్ నరసింహులు, సిహెచ్ గంగరాజు ,పి రాజు, శ్యామల ,ఓ రాజు ,లింగం తదితరులు పాల్గొన్నారు.

దాడిని ఖండించిన పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): విద్యార్థిని తండ్రి దాడి చేసిన ఉపాధ్యాయుడు బాలకృష్ణను పిఆర్టియు నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కామారెడ్డి పట్టణంలోని హనుమాన్ మందిర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్జిటి ఉపాధ్యాయులు బాలకృష్ణ పై విద్యార్థిని తండ్రి దాడి చేయడం హేయమైన చర్య అని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై చేయి చేసుకోవడం మూర?త్వం అని అన్నారు. సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని విధి నిర్వహణలో ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వారికి పిఆర్టియు అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసిస్టెంట్ అధ్యక్షులు గోవర్ధన్, సుధాకర్, బిల్య, విష్ణువర్ధన్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రమణ, హన్మండ్లు, రాజు, సంతోష్ కుమార్, స్వామి, రాజిరెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్, అంతయ్య జిల్లా బాధ్యులు శ్రీకాంత్, రజనీకాంత్ గౌడ్, పారు, దామోదర్, రమేష్ లు పాల్గొన్నారు.

శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ వీర హనుమాన్, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు నాథన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ లు హాజరైనారు. మాచారెడ్డి మండల కేంద్రంలోనీ శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శేణిశెట్టి రాజమౌళి. డైరెక్టర్లుగా. ఏ .రాజేశం., భుక్య శాంతి, సత్యనారాయణ., టి దేవయ్యలను , ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనది మరియు మహిమలు గలదని అన్నారు నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామివారుకున్ రుణపడి ఉంటారని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామిన్వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిడిసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..?

ఎల్లారెడ్డి కాంగ్రెస్ కు భారీ షాక్

సిడిసి చైర్మన్ మహమ్మద్ ఇర్షాదొద్దీన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కాంసెన్సీ సీనియర్ కార్యకర్త సదాశివనగర్ గాయత్రి షుగర్స్ షుగర్ కేన్ డెవలప్?మెంట్? కౌన్సిల్(సీడీసీ) ఛైర్మన్ ఇర్షాదొద్దీన్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావుకు లేఖ రాశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పీఏల పెత్తనం, వారు ప్రవర్తించే తీరుతోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎమ్మెల్యేగా మదన్ మోహన్ రావు గెలుపు కోసం కష్టపడ్డానని తెలిపాడు.

అడుగడుగునా అవమానమే..!

కొంతకాలంగా పార్టీకి పూర్తి విధేయులైన వారిని అడుగడుగునా అవమానపరుస్తూ విస్మరిస్తూ, పార్టీద్రోహులకు కీలక బాధ్యతలు అప్పగించడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. ఇక్కడ మొత్తం ఎమ్మెల్యే పీఏల పెత్తనం నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

సొంత పార్టీ నేత షబ్బీర్ అలీని ఎవరైనా కలిస్తే..!

తమ దగ్గరికి రావద్దని అంటున్నారని వాపోయారు. అంతే కాకుండా తమ వాట్సాప్ గ్రూపులో నుండి ఎవరినీ లెక్కచేయకుండా తొలగిస్తున్నారని పేర్కొన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..!

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కష్టపడ్డ ఏ నాయకునికి ఎలాంటి గౌరవం లేదని, ఏ కార్యక్రమం జరిగినా మండల ప్రెసిడెంట్లకు గాని వివిధ హోదాలో ఉన్న నాయకులకు గాని ఎలాంటి సమాచారం ఉండదని పేర్కొన్నారు. వివిధ మండలాల్లో ఉన్న అధికారులకు పీఏలు ఫోన్లు చేసి ఏ నాయకుడు వచ్చినా ఏ కార్యకర్త వచ్చిన తాము చెప్పేవరకు పని చేయవద్దని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ప్రతి విషయంలో పీఏలు పెత్తనం చేస్తూ వారి హుకూం ప్రకారమే నాయకులు నడుచుకోవాలని, అన్ని విషయాల్లోనూ పీఏలే ముందు నిలబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే మంచివారే కానీ..!

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చాలా మంచివారని, పీఏలు చేసే వ్యవహారాలు వారికి తెలియడం లేదని, గత కొన్ని రోజుల నుంచి తాను చాలా సార్లు చెప్పడం జరిగిందని వివరించారు. పీఏల తీరు వల్లే తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయదలుచుకున్నట్టు పేర్కొన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని సిడిసి చైర్మన్ ఇర్షాదుద్దీన్ కోరారు.ఆత్మగౌరవాన్ని చంపుకుని పార్టీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. శుక్రవారం కామారెడ్డిలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా గుడిపాటి

తుర్కపల్లి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి దారుల సహకార సంఘం చైర్మన్ గా మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నాడు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో ప్రస్తుత డైరెక్టర్లుగా జేరిపోతుల యాదగిరి, కూరెళ్ల రాజాలు గౌడ్ ల స్థానంలో మెరుగు నరేష్, ఏన్నబోయిన బిక్షపతి లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డిని చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గుగులోప్ సింగ్ నాయక్ ప్రకటించారు. అనంతరం సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి నరసింహారెడ్డి, ధ్యానబోయిన అచ్చయ్య, ధీరవత్ మాంజి నాయక్, గుండా ఆంజనేయులు, జేరిపోతుల నరేందర్, కడెం శ్రీను, కానుగు శ్రీను, బరికే ఆంజనేయులు, మజ్జిగ సత్తయ్య, జేరిపోతుల యాదగిరి, చంద్రయ్య, ఇటికల బాలయ్య, మెరుగు రాజు, నరేష్, బాలరాజు, కూరెళ్ళ శ్రీను, పిన్నపురెడ్డి సుధీర్ రెడ్డి, ఎన్నబోయిన రవి, వాకిటి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు....

"ఫీజుల మోత.."

-ప్రైవేట్ బడుల్లో రుసుములు పైపైకి..

-కొన్ని పాఠశాలల్లో 25 శాతం, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకూ పెంపు

-బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏటేటా భారంగా మారుతున్నాయి. పలు ప్రైవేట్ బడులు.. ముఖ్యంగా కార్పొరేట్ పాఠశాలలు ఇష్ట రాజ్యాంగ పరిషములను పెంచుతున్నాయి. ఈ విద్య సంవత్సరానికి కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు పెంచేశాయి. కొన్ని కార్పొరేట్ పాఠశాలలు 40-50 శాతం భారమోపుతున్నాయి. ఇప్పటికే చాలా బడులు కొత్త రుసుముల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయగా.. దీనిపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే తాము సిబ్బంది వేతనాలను పెంచాలంటూ కొన్ని పాఠశాలల యజమాన్యాలు వాదిస్తున్నాయి. అయితే సిబ్బందికి అరకొర పెంచి.. మిగిలిన మొత్తాన్ని జేబులో వేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

నియంత్రణ చట్టం ఏది?

పాఠశాలల రుసుముల నియంత్రణ చట్టం తీసుకురావాలి.. మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించాలి.. మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలి..

ఎమ్మెల్యే బీర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు...

ఆత్మకూరు ఎం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీ సందర్భంగా ఆయన వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నరని తెలిపారు. చేరిన వారిలో చుంచు వీరస్వామి, అనిత, అంజయ్య తో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

నలందలో బోధన మెలకువలపై శిక్షణ తరగతులు

నలంద ఉపాధ్యాయులకు..

మాతృశ్రీ పబ్లిషర్స్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, మామిడిపల్లి లోని నలంద హై స్కూల్ లో నలంద ఉపాధ్యాయులకు మాతృశ్రీ పబ్లిషర్స్ వారి ఆధ్వర్యంలో ఏ ఎం శంకర్, ట్రైనర్ శామ్యూల్ బోధనా మెలకువలపై గురువారం శిక్షణ తరగతులను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు ఏ విధంగా విద్యను అందించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు టీచింగ్, మెథడాలజీ, యాక్టివిటీస్, ప్రాజెక్టు వర్క్, స్పీకింగ్, రీడింగ్ అనే అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం మాతృశ్రీ ట్రైనర్స్ కి నలంద హై స్కూల్ యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ శిక్షణలో ఒలంపియాడ్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు అకాడమిక్ ఇంచార్జ్ అతోఫా నౌషిన్, నలంద ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఆలేరు పెద్ద వాగులో చెక్కు డ్యామ్లను నిర్మించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం డిమాండ్...



ఆలేరు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ శివారు నుండి ప్రవహించే పెద్దవాగుపై చెక్ డ్యామ్లను నిర్మించి, వరద నీటిని నిలువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన సిపిఎం నాయకులతో కలిసి ఆలేరు, కొలనుపాక మధ్యలో గల ముడిగ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో నెలల కొద్ది వాగులో నీరు ప్రవహించినప్పటికీ వాగులో మీరు నిలువ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి నిలువ లేకపోవడం వలన రైతులకు సాగునీరు, ఆయా గ్రామాల ప్రజలకు తాగునీరు సమస్య తలెక్కిందని చెప్పారు. ప్రవహిస్తున్న నీరు వాగులో ప్రవహించినప్పటికీ నిలువ లేకపోవడం వలన అన్నారు. ఆలేరు నియోజకవర్గం చేపడుతున్నప్పటికీ రైతుల సమస్యల తక్షణ పరిష్కారం కోసం చెక్ డ్యామ్లను నిర్మించి, నీటిని నిల్వ చేసేందుకు అధికారులు, ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గం వ్యవసాయ భూములలో అనేకమంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం సాగునీరు లేక అనేక అవస్థలు పడ్డారన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి జగ్గం నిర్మాణం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, నాయకులు మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఎం ఏ మతిన్, బర్ల సిద్ధులు, కొరుటూరి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు....

సాయి గూడెం పాల ఉత్పత్తి దార సహకార సంఘం చైర్మన్ గా రాములు ఎన్నిక...

(ఆలేరు జూన్ 26 (అఖండ భూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో గల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని గురువారం నాడు ఎన్నుకున్నారు. నూతన చైర్మన్ గా ఊదరి రాములు ఎన్నిక కాగా నూతన డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగాధరి రాజులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, బీజని బాలరాజు, సత్తయ్య, బేతి వెంకట్ రెడ్డి, బొడ్డు ఐలయ్య, నరసింహారెడ్డి, పాల ఉత్పత్తిదారులు, తదితరులు పాల్గొన్నారు....

శాస్త్రీయ విద్యాకోసం నిరంతరం ఉద్యమం

(ఏ. ఐ . ఎస్. బి) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : విద్యార్థుల శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమం చేస్తామని లి(ఏ . ఐ. ఎస్. బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులనూ విద్యార్థులు గమనించాలని,శాస్త్రీయ విద్యాను సక్రమంగా అందిచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో కానీ సంక్షేమ హాస్టలల్లో కానీ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పటించుకోవడం లేదని మరియు పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకూ విద్యాను దూరం చేయాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలపై మా లి(ఏ. ఐ. ఎస్. బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందించే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. గురువారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఇల్లు కట్టుకుంటామని దరఖాస్తులు చేసుకున్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించే విధంగా రాష్ట్ర సర్కార్ మంజూరు కు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రతి ఒక్కరికి గూడు ఉండాలని ఉద్దేశంతోనే పొగడ్బందీ ప్రణాళికలతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర పాలన పారదర్శకంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల విజ్ఞప్తి

మిత్రులారా, మీ అందరినీ చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. నా బిడ్డ నిన్న 11:00 గంటల నుండి కనిపించడం లేదు. 24 గంటలకు పైగా అయింది. అతని తల్లి ఓదార్చలేక ఏడుస్తోంది. మీరందరూ చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. నా బిడ్డను కనుగొనడంలో నాకు సహాయం చేయండి. నా బిడ్డ ఫోటోను వీలైనన్ని ఎక్కువ నంబర్లలో షేర్ చేయండి. మరియు మీకు ఏదైనా సమాచారం తెలిస్తే, ఇచ్చిన నంబర్లకు కాల్ చేయండి. ఈ సంక్షోభ సమయంలో, మీరు మాత్రమే రక్షకులు.

రోడ్డు ప్రమాదంలో ఆలమూరు ఎస్సై,కానిస్టేబుల్ మృతి

పలువురు సంతాపం

ఆలమూరు, జూన్ 26 (అఖండ భూమి న్యూస్): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై ఎం. అశోక్(43),కానిస్టేబుల్ బ్లెస్సెన్స్(33) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గంజాయి కేసుకు సంబంధించి నిందితుల కోసం కానిస్టేబుల్స్ తో కలిసి కారులో హైదరాబాద్ వెళ్తుండగా కోదాడ వద్ద గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఎస్ఐ అశోక్ తో పాటు కానిస్టేబుల్ బ్లెస్సెన్స్ అక్కడికక్కడే మృతి చెందారు.గాయపడిన మరో ఇద్దరు కానిస్టేబుల్స్ దొంగ స్వామి(హెచ్ సి), డ్రైవర్ రమేష్ కోదాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం కు చెందిన ఎస్సై అశోక్ కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.మండల కేంద్రం ఆలమూరు కి చెందిన కానిస్టేబుల్ బ్లెస్సెన్స్ అవివాహితుడు,ఆత్రేయపురం పిఎస్ లో పనిచేస్తున్నాడు.మంచి పోలీస్ ఆఫీసర్ అయిన ఎస్సై,కానిస్టేబుల్ మరణ వార్త చాలా బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,పలువురు కూటమి నాయకులు,వైసిపి నాయకులు,అధికారులు సంతాపం తెలియజేసి,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ మృతదేహాలకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు

ఆలమూరు, జూన్ 26 (అఖండ భూమి న్యూస్): విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తూ కోదాడ సమీపంలో ప్రమాదానికి గురై ప్రాణాలొదిలిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ మృతదేహాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘన నివాళు లర్పించారు. సంఘటనాస్థలానికి బయల్దేరిన ఎమ్మెల్యే బండారు మార్గమధ్యంలో ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ ల మృతదేహాలు తీసుకువస్తున్న వాహనం ఎదురుకావడంతో వెంటనే కారు దిగి అమరవీరులకు నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన ఆ అమరవీరుల మృతదేహాలను చూసి ఎమ్మెల్యే చలించిపోయారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

- ఐ సి ఐ రీజియన్ 4 ప్రెసిడెంట్ పల్లంటి చిరంజీవి
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- అధికారులు, విద్యార్థులతో భారీ ర్యాలీ

ఇచ్చాపురం, జూన్ 26 (అఖండ భూమి న్యూస్): మాదకద్రవ్యాల ఉచ్చులో పడి , జీవితం దుర్భరం చేసుకోవద్దని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ 4 అధ్యక్షుడు పల్లంటి చిరంజీవి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో వివిధ విభాగాల అధికారులు,విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో తో కలిసి గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, ఉజ్వలమైన భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్, ఐసిడిఎస్ తదితర విభాగాల అధికారులు, వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సలాబత్ పూర్ రవాణా శాఖకార్యాలయం పై ఏసీబీ దాడులు

ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి...?

నగదు స్వాధీనం ఇద్దరి అధికారులపై విచారణ..?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన జూకల్ నియోజకవర్గం, మద్నూర్ శివారులో ని చెక్ పోస్ట్ లో ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సలబత్పూర్ రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. లారీల వద్ద నుంచి అక్రమంగా 92,000/- వసూలు చేసినట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంట్లో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.రవాణా శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతర్ రాష్ట్ర రవాణా శాఖ కార్యాలయంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు, ఏసీబీ డిఎస్పి రాజశేఖర్ గౌడ్ చెక్ పోస్ట్ పై ఆకస్మిక మెరుపు దాడి దాడులు చేశారు. పూర్తి సమాచారం త్వరలో వెల్లడిస్తామని ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ వెల్లడించారు. నిర్వహించారు.రవాణా శాఖకు సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు.ఆ ఇద్దరు వ్యక్తుల చేత వాహనాలలో డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో వెల్లడైంది. ఇంకా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరు అధికారులు ఉండి కూడా వారు కాసులకు కక్కుర్తి పడి, అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఇద్దరి అధికారులపై కూడా వేటు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ రవాణా శాఖ కార్యాలయం పై నిఘా పెట్టారు. గురువారం తెల్లవారుజామున పక్క సమాచారం మేరకు ఏసిబి అధికారులు రవాణా శాఖ కార్యాలయం పై మెరుపు

భీంగల్ సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు కమిటీ సభ్యులతో కలెక్టర్ గారితో మర్యాదపురంగా కలవడం జరిగింది

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 26 (అఖండ భూమి న్యూస్): భీంగల్ కి వచ్చిన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని అంశాల పైన కలెక్టర్ గారిని వినతి పత్రం అందజేయడం జరిగిందని భీంగల్ సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి చెప్పారు భీంగల్ లోని రోడ్ల పైన అమ్ముతున్న కూరగాయలను మార్కెట్ కి తరలించాలని రోడ్డుపైన వర్షాకాలంలో కూరగాయలు పెట్టడం వలన ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని నీలం రవి కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతంగా చేసేలాగా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని నీలం రవి కలెక్టర్ గారిని కోరారు వంద పడకల దవాఖాన పనులు జరిపేలాగా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ఎందుకంటే గత ప్రభుత్వ హయంలో మొదలుపెట్టిన నిర్మాణ పనులు ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ పని ఆగిపోయింది అని కలెక్టర్ గారికి గుర్తు చేశారు భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు బాగా ఉన్నప్పటికీ ప్రజలు ఎలాంటి పనులు జరగడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ఏ మండలాల్లో అయినా పనులు ఆగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గారిని ఆదేశాలు ఇచ్చినప్పుడు అదే విషయంపై కలెక్టర్ గారిని కలవడం జరిగిందని అధ్యక్షుడు నీలం రవి చెప్పారు భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు ఏ పని కూడా జరగడం లేదని చెబుతున్నారు కావున కలెక్టర్ గారు భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో తిరిగి కలెక్టర్ గారి సమక్షంలో పనులు జరపాలని ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ప్రజల మాట చెప్పుకోవచ్చారు భీంగల్ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్ సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ఉపాధ్యక్షుడు గంగా మోహన్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దాం యువతను కాపాడుకుందాం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

డ్రగ్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైమ్ జూన్ 26 (అఖండ భూమి న్యూస్): డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటుపడి యువతను కాపాడుకునేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్పీజీ మైదానంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....దేశంలో మాదకద్రవ్యాలు ఉండకూడదనే నేపథ్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో స్థాయిలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైతే అతనిని వివరాలు బహిర్గతం చేయకుండా చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి తనయుడు ఫయాజ్, ఎక్సైజ్ ఎస్పీ, జిల్లా వైద్యాధికారి, రీహాబిలిటేషన్ సెంటరు డాక్టర్లు పాల్గొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థినిలు కూడా పాల్గొని మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎస్పీజీ మైదానం నుండి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బహిరంగ ర్యాలీని కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్పిజి మైదానం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి తిరిగి ఎస్పీజీ మైదానం చేరుకుంది. అక్కడే మానవహారాన్ని నిర్వహించి పాల్గొన్న అందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి లీలావతి, మున్సిపల్ కమీషనర్ శేషన్న, పోలీస్ శాఖ డిఎస్పీలు, ఎస్సైలు, వివిధ శాఖల అధికారులు, ఎన్సిసి, కళాశాల, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొణిదెల గ్రామంలో రూ. 50 లక్షల తో 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో గ్రామంలో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం

నిర్మాణం పనులను నాణ్యతతో నాలుగు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నందికొట్కూరు/నంద్యాల ప్రతినిధి జూన్ 26 (అఖండ భూమి న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో... ప్రజల యొక్క అవసరాలు, ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పథకాలను అమలుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. గురువారం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సొంత నిధులు రూ.50 లక్షలతో 90వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎంపీ శబరి, నందికొట్కూరు రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు జయ సూర్య, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొని భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన 90 వేల లీటర్ల తాగునీటి ట్యాంకుకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమానికి మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రిలు చక్కటి ప్రణాళికలతో గ్రామస్థాయి వరకు పథకాలను అమలు చేసేలా అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మన జిల్లాలో చేసుకున్నాం. ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెరగాలి, ఉపాధి పెరగాలి, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, గ్రామాలు ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మనము వస్తువులను సమకూర్చుకోవడం ఒక ఎత్తు అయితే, సొంత నిధులతో గ్రామ అవసరాలకు, ప్రజల అవసరాలకు ఇవ్వాలంటే చాలా పెద్ద గొప్ప మనసు ఉండాలి. ఉపముఖ్యమంత్రి వర్యులు తన ఇంటి పేరు ఉన్న గ్రామానికి పెద్ద మనసుతో స్వయంగా తన పేషీ నుంచి ఈ గ్రామంలో 90 వేల లీటర్ల తాగు ట్యాంక్ నిర్మించడానికి సొంత నిధులు కలెక్టర్ గారికి పంపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చాం, టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసి ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా పనిని ప్రారంభించడం జరిగింది. పనిని చాలా నాణ్యతగా చేయాలి, ఇది ఒక మోడల్ గా అందరికీ చూపించాలనీ ఉప ముఖ్యమంత్రి వర్యులు సూచించారని కలెక్టర్ తెలిపారు. నాలుగు నెలల్లో పని పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి సూచించామన్నారు. పని పూర్తయి ప్రారంభోత్సవ సమయంలో ఉపముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా గ్రామస్తులకు అందించే విధంగా కార్యక్రమానికి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. మన జిల్లాలో గత ఏడాది 489 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు చేసుకుని రూ..85 కోట్ల ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎం రోడ్లు పూర్తి చేసుకున్నాం. ఈ సంవత్సరం కూడా సుమారు 100 కోట్ల రూపాయలతో రహదారి కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళుతున్నాం. రూ.10 కోట్ల ఖర్చుతో ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో వాటిని కూడా పూడ్చడం జరిగింది. మనం అమరావతికి కనెక్ట్ కావడానికి చాలా చక్కటి 340 సి జాతీయ రహదారి ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కడా లేని విధంగా జిల్లాలో దాదాపు 9 జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో పాతవి నాలుగు, కొత్తగా ఐదు జాతీయ రహదారులు వస్తున్నాయి. గృహ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, బీసీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. గృహ నిర్మాణాలు ఇంకను పూర్తి చేసుకొని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీ శబరి మాట్లాడుతూ... గత ఐదు ఏళ్లలో మన ఊరు, మన నియోజకవర్గం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో మీ

అందరికీ తెలుసు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఎప్పుడో ఎన్నికల ముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కొణిదల గ్రామానికి వచ్చి ఇక్కడి చెట్టు కింద కూర్చొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తన మాట ప్రకారం సొంత నిధులు రూ.50 లక్షలు గ్రామానికి ఇచ్చారు. కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు ఆ పనిని నాణ్యతగా పూర్తి చేసేంతవరకు పర్యవేక్షణ చేస్తారు. గ్రామీణాభివృద్ధిలో గతంలో ఎవ్వరు చేయని విధంగా గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఈ కొణిదల గ్రామానికి వచ్చి.. తన ఇంటిపేరు ఉన్న గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడానికి సొంత నిధులు రూ.50 లక్షలు ఇవ్వడం ఆయనకు ఉన్న గొప్ప మనసుకు ఉదాహరణ. సాయం చేయడంలో ఆయనకు ఎంతో ఆనందం ఉంది అలాంటివారు చాలా అరుదుగా ఉంటారని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559